అమృతాంజనవారి
శ్యామరమంధు
Amrutanjan
— అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 343 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 19-3-1959 Reg. No. M. 1118 6 పుటలు 7 నయా పైసలు

1964 నుంచీ నాగార్జునసాగర్ పాలాలకు నీరు: 66 లో ప్రాజెక్టు పూర్తి

నీటివనర్ల పద్దు ప్రతిపాదిస్తూ మంత్రి నర్సింగరావు సూచన

ప్రాజెక్టులకు మరో రు 3 కోట్లు కేటాయింపు

కడెం డాం పునర్నిర్మాణానికి 160 లక్షలు మంజూరు: 1960 లో రాజోలిబండ, మూసి, భైరవానితిప్ప నిర్మాణం సమాప్తి

హైద్రాబాద్, మార్చి 18: ఇప్పుడు పనులు హెచ్చు వేగంతో, కొనసాగుతుండటాన్ని బట్టి, రాష్ట్రంలోని పెద్ద, మధ్యరకము ప్రాజెక్టులకు నిర్ణయించిన గరిష్ట ప్రణాళికా మొత్తాన్ని, మొదట్లో కేటాయించిన రు 1634 లక్షలనుంచి, రు 1987 లక్షల 22 వేలకు పెంచటం జరిగిందని, రాష్ట్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, నీటి వనరుల పద్దులను ప్రతిపాదిస్తూ నేడు శాసన సభలో చెప్పారు. తగినంత ద్రవ్యం గనుక లభించే టట్లయితే, 1964 జూన్ నాటికి నాగార్జునసాగర్ క్రింద నీటిని యివ్వటం సాధ్యమవుతుందనీ, 1966-67 కు మొత్తం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అవుతుందనీ వీరు తెలియజేశారు.

ఇప్పుడు పునర్నిర్ణయించిన మొత్తంలో రు 1428 లక్షల 85 వేలను ఆంధ్రప్రాంతంలోని ప్రాజెక్టులకు, మిగతా మొత్తాన్ని తెలంగాణాలోను ఖర్చుపెట్టటం జరుగుతుందంటూ, తెలంగాణాలోని చిన్న నీటివనరులకు ప్రణాళికలో కేటాయించిన మొత్తాన్ని 202 లక్షల 3 వేలనుంచి 251 లక్షల 92 వేలకు పెంచామనీ, 1960 లో రాష్ట్రంలోని చిన్న నీటివనరుల కింద 100 లక్షలువినియోగించబడుతుందనీ మంత్రి వెల్లడించారు.

"తుంగభద్ర ఎగువ కాలువ ప్రాజెక్టును యావత్తూ ఆమోదించనున్నట్టు భారత ప్రభుత్వం సూచించింది. పంటధార ప్రాజెక్టు వ్యయపు అంతా పూర్తి అయింది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉంది."

కడెం డాము పునర్నిర్మాణ నిమిత్తం 60 లక్షల రూపాయలు మంజూరు చేయటానికి ప్రభుత్వం ఉత్తరువు పెస్తుందనిగూడా మంత్రి చెప్పారు.

మంత్రి యింకా యిలా చెప్పారు: "కర్నూలు కడప కాలువను బాగుచేయటానికి యీ ఏడు కోటి రూపాయలు ఖర్చుపెడతాము. లేపు జాన్ నాటికి నాగావళి పడికాలువ, వేగావతి ఆనకట్ట శ్రీకాకుళం ఆనకట్ట, మల్లిమడుగు కాళంగి రిజర్వాయర్లు పూర్తి అవుతాయి. కారాయణపురం ప్రాజెక్టు 1960 జూన్ నాటికి పూర్తి అవుతుంది. వరంగల్లుజిల్లాలో సాలీవాగు ప్రాజెక్టును గురించి ఆమలుజరుగుతున్నాయి. నిజామాబాదుజిల్లాలో రామడుగు, మహబూబ్‌నగర్ జిల్లాలో లక్ష్మీసాగరం ప్రాజెక్టులను గురించి సాంకేతిక పరిశీలన జరుగుతున్నది. అఖండ గోదావరికి దాని కాలువకు శాఖలకు కరకట్టలను హెచ్చించటాన్ని గురించి అంచనాలు తయారైనాయి. త్వరలోనే పిటి పని ప్రారంభం అవుతుంది.

పోచంపాడు ప్రాజెక్టు పరిశీలన నిమి

(4 వ పేజీ చూడుడు)

మూర్షిదాబాద్ ప్రాంతంలో భయానక పరిస్థితి

రాష్ట్రప్రభుత్వ విజ్ఞప్తిపై సరిహద్దు రక్షణకు భారత సేన తరలింపు

కలకత్తా, మార్చి 17: పాకిస్తాన్, మూర్షిదాబాద్ సరిహద్దు రక్షణకు సైన్యాన్ని పంపవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం కోరిందని, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ నేడు శాసనసభలో వెల్లడించారు.

'అక్కడ కొంత అవసరపరిస్థితి ఏర్పడ్డది. కొంత భయంగాగూడా ఉంది. సైన్యమే దీనిని అదుపుచేయాలి' అని వీరన్నారు.

సైనికాధికారులు దీనికి అంగీకరించి అప్పుడే కొన్ని దళాలనుగూడా తీసుకొన్నారని ముఖ్యమంత్రి వెల్లడిచేశారు.

సైనిక శాసనం అమలు జరుపలేదు: కానీ సివిల్ అధికారులకు అండగా సైన్యం బందోబస్తు జరుగుతున్నదని, మూర్షిదాబాద్ నుంచి రోజుకు స్వల్ప భయానక వార్తల దృష్ట్యా అక్కడి పరిస్థితి సమీక్షించి నిమిత్తం, ఒక రహస్య సమావేశం జరపాలన్న ప్రతిపక్ష సభ్యుల కోర్కెకు ప్రధాన మంత్రి వెల్లడి తూ డాక్టర్ రాయ్ విశదంచేశారు.

"మూర్షిదాబాద్ సమస్యను పరిష్కరించి పరిస్థితి రహస్య సమావేశం జరపాలని కొందరు సభ్యులు కోరారు. ఈ రాష్ట్రంలో దాపరికమన్నది ఏదీ లేదు. మనము ఒక బయటి శక్తితో వ్యవహరిస్తున్నామన్న సంగతి సభ్యులు గుర్తుంచుకోవాలి. రహస్య సమావేశం జరుగవచ్చునేమో కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి ఉన్నాను. కేంద్రం అనుమతి లేకుండా ఈ విధంగా రహస్య సమావేశం జరపటానికి వీలవుతుందా కాదో తెలియదు.? అని డాక్టర్ బి. సి. రాయ్ చెప్పారు.

మూర్షిదాబాద్ చార్ ప్రాంతాలు, ఇటీవల పాకిస్తానీ కాల్పులకు గురయిన సంగతి, యీ వారారంభంలో పశ్చిమ బెంగాల్ తూర్పు పాకిస్తాన్ ప్రతినిధులమధ్య ఒక యుద్ధవిరమణ ఒప్పందానికి ఉన్నది. విదితమే.

తాల్లో నివసిస్తున్న 72 కుటుంబాల అవస్థను ప్రభుత్వం, కేంద్రంతో లు జరిపి ఉన్నదా అని యకుడు శ్రీ జ్యోతిబాసు దీనికి డాక్టర్ రాయ్ సమాధానమిస్తూ తమకు తెలిసినదాన్ని హా నూన్ ఒప్పందం లాగా, అగవాట్లు పడుతున్నవారు 100 కుటుంబాలేగాని శ్రీ బాసు చెప్పినట్లు 72 వేలు కాదన్నారు.

ఈ ప్రాంతాల పరటావల్ల దబ్బతిని ప్రస్తుతం భారతసీమలో ఉన్న యీ కుటుంబాల విషయమై ఎలాంటి చర్యలు తీసుకోదలచిందీ తెలియజేయవలసిందిగా భారత ప్రభుత్వాన్ని త్వరితగతిని కోరి ఉన్నానని ముఖ్యమంత్రి వెల్లడించారు. వీరిని నిర్వాసితులుగా పరిగణించవచ్చునో లేదో గూడా వివరించవలసిందని కోరానన్నారు. ఈలోగా వారికి తగు సహాయం చేయవలసిందిగా బూర్షిదాబాద్ జిల్లా మేజస్ట్రేటును ఆదేశించానని వీరు తెలిపారు.

ఇంతలో సభాపతిచర్చలో కల్పించుకొని 'ఇది చాలా తొందరపాటు యత్నం పట్టి వెంటనే ఏదో ఒక నిర్ణయం తీసుకోవటం అవసరమా' అని తెలియజేశారు.

కందకాల పూడ్చివేతకు అంగీకారం

కెర్లాంపూర్, మార్చి 17: పశ్చిమ బెంగాల్, తూర్పు పాకిస్తాన్ సరిహద్దుకు యిరువైపులా ఉన్న పాత, కొత్త కందకాలను యావత్తూ నేటి రాత్రికే పూడ్చివేయటానికి 18 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకల్లా ఆ ప్రాంతంలో ఉన్న సైన్యాలన్నిటినీ ఉపసంహరించటానికి మూర్షిదాబాద్, రాజ్‌షాహి (పాకిస్తాన్) మేజస్ట్రేట్లు ఉభయులూ, చార్ రాజనగర్ వద్ద నేడు జరిపిన సమావేశంలో అంగీకరించారని యిక్కడి పోలీసు అధికారులు వెల్లడించారు.

ఈ సరిహద్దు సంఘటనలను గురించి ఉభయుల సమిష్టి సమావేశం ఒకటి జరపాలని క్రిందటి వారం వీరు నిర్ణయించి ఉన్నారు.

ఇజ్రాయల్ పట్ల నెహ్రూ విధానం

బెన్‌గూరియన్ విమర్శ

ఇజ్రాయల్, మార్చి 16: ముఖ్య ప్రాచ్య రాజ్యాలపట్ల, ముఖ్యముగా ఇజ్రాయల్ పట్ల భారత ప్రధాని అనుసరిస్తున్న విధానాన్ని ఇజ్రాయల్ ప్రధాని శ్రీ బెన్‌గూరియన్ నేడు విమర్శించారు.

"భారత ప్రధాని తాను తటస్థవిధానము అనుసరిస్తున్నట్లు చెప్పుకొంటున్నారు. ఇజ్రాయల్ పట్ల మాత్రం అది కన్పించడం లేదు. మన ప్రతినిధులతో ఒకమాట చెప్పి, తీరా పని చెయ్యవలసి వచ్చేటప్పటికి ఇంకోవిధంగా నడుస్తున్నారు" అన్నారు.

ఇజ్రాయల్‌తో రాయబారి సంబంధాలు ఏర్పరచుకుంటామని శ్రీ నెహ్రూ ఇజ్రాయల్ ప్రతినిధులకు హామీ ఇచ్చినట్లు శ్రీ బెన్‌గూరియన్ ఆరోపించారు.

ఆ మాటప్రకారం శ్రీ నెహ్రూ నడుచుకోలేక పోయినారని ఆయనవిమర్శించారు.

కేరళ ప్రభుత్వంపై వ్యతిరేకోద్యమం

త్రివేంద్రం, మార్చి 17: కేరళ విద్యాశాఖ కొన్నుగోలు విచారణ సంఘం నివేదికను రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించడం ఎంతమాత్రం ప్రజాస్వామికంగా లేదని తేల్చుకొని, కేరళ కాంగ్రెస్, ప్రజాసోషలిస్టు, ముస్లిం లీగు నాయకులు, రాష్ట్రం అంతటా ప్రభుత్వంపై వ్యతిరేకోద్యమాన్ని ప్రారంభించాలని ఆలోచన చేస్తున్నారు.

ఈ విషయంలో ఇలా ప్రవర్తించి ఈ ప్రభుత్వాన్ని గట్టిగా ఖండించాలని, ప్రభుత్వం ఈ వైఖరికి వ్యతిరేకముగా రాష్ట్రంలో ఉద్యమాన్ని లేవదీయాలని ఈ మూడుపక్షాల నాయకులు నేడు ఒక ప్రకటనగూడా చేశారు.

మంత్రివర్గంలో ఖాళీలు ప్రస్తుతానికి భర్తీకావు

ఏప్రిల్‌లో ఢిల్లీ వెళ్లి అధిష్ఠానవర్గంతో మాట్లాడాల్సి ఉందని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, మార్చి 18: "అధిష్ఠానవర్గంతో సంప్రదించే నిమిత్తం మళ్ళీ ఏప్రిల్ 2 న ఢిల్లీ వెడుతున్నాను. ఈ లోపల మంత్రివర్గంలో ఏర్పడిన ఖాళీని భర్తీ చేయడం జరుగదు" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న చెప్పారు.

కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో పాల్గొనేటందుకు ప్రత్యేక ఆహ్వానంపై వెళ్ళి ఢిల్లీ నుంచి శ్రీ సంజీవరెడ్డి నిన్ననే తిరిగివచ్చారు. జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొనేందుకు మళ్ళీ వచ్చే నెల రెండవ తారీఖున ఆయన ఢిల్లీ వెడుతున్నారు. ఆ సందర్భంలోనే రాష్ట్రప్రభుత్వంలో కొత్త మంత్రుల నియామకంగూర్చి కాంగ్రెసు నాయకులతో చర్చిస్తారు.

మంత్రివర్గంలో ప్రస్తుతం రెండు ఖాళీలు వున్నాయి. ఒకటి ఇటీవల వల్లూరి బసవరాజుగారి ఎన్నిక రద్దు కావడంతో ఖాళీపడింది. గోపాలరెడ్డి గారు ఢిల్లీ ప్రభుత్వంలో చేరడంవల్ల గత సంవత్సరం ఏర్పడిన ఖాళీని ముఖ్యమంత్రి ఇంతవరకు భర్తీచేయలేదని విదితమైన విషయమే.

కాంగ్రెసులో చేరిన స్వతంత్రుల సమస్య

ఆంధ్రప్రదేశ్ శాసనసభా కాంగ్రెసు పక్షంలో కొత్తగ చేర్చుకున్న స్వతంత్రులు తదితరులగురించి కాంగ్రెసు అధిష్ఠానవర్గం వైఖరి ఎల్లా వుందని ప్రశ్నించగా ఇల్లా అన్నారు:

"శాసనసభా పక్షం ప్రదేశ్ కాంగ్రెసు సంఘంలో ఈ విషయమై చేసిన తీర్మానాలగూర్చి వారు ఆలోచిస్తున్నారు. ఇంతవరకు నిర్ణయం ఏమీచేయలేదు. అయితే శాసనసభా పక్షం, ప్రదేశ్ సంఘమూ ఏకగ్రీవంగా తీసుకున్న నిర్ణయాన్ని అధిష్ఠానవర్గం ఆమోదించడంలో ఆశ్చర్యమే మీ లేదు."

ఆయన ఇంకా ఇల్లా అన్నారు: "సేవా సహకారసంఘాలగురించీ, నాగపూర్ కాంగ్రెసు మహాసభ చేసిన సహకార క్షేత్రాల తీర్మానం గురించిన్నీ కాంగ్రెసు అధిష్ఠానవర్గం కృత నిశ్చయంతో వుంది. ఈ ఆశయాలు అంగీకరించనివారికి కాంగ్రెసులో స్థానం వుండదు. అల్లాంటివారిని కాంగ్రెసు నుంచి వైతొలగమని ప్రధానమంత్రి స్పష్టంగా చెప్పారు. ఈ విషయంలో ఇక రెండు అభిప్రాయాలకు తావు లేదు. ఆచార్య రంగా ప్రభృతులు ఈ సందర్భంలో అవలంబిస్తున్న వైఖరి కూడ కార్యవర్గంలో చర్చకు వచ్చింది. పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి పదవికి రంగాగారు ఇచ్చిన రాజీనామాను ఆమోదించారు. ఇందుకు సంబంధించిన ఇతర విషయాలపై ఇంకా నిర్ణయం తీసుకోవలసివుంది."

ఢిల్లీలో వుండగా ముఖ్యమంత్రి ప్రణాళికా రచనాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారిని, సంఘం సభ్యుడు శ్రీ సి. యం. త్రివేదీని కలుసుకొని పోచంపాడు ప్రాజెక్టు, బడుగుప్రాంతమైన తెలంగాణా అభివృద్ధికి అత్యావశ్యకమనీ, దీనిని రెండవ ప్రణాళిక క్రింద పథకాలలోనే చేర్చి పని ప్రారంభించడానికి మంజూరు ఇవ్వమని కోరారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధికోసం శ్రీశైల జల విద్యుత్ ప్రాజెక్టును తృతీయ ప్రణాళిక కార్యక్రమాల్లో చేర్చడం అవసరమని కూడ ముఖ్యమంత్రి వారికి నచ్చచెప్పారు.

పార్లమెంటు చర్చల తర్జుమాకు ఏర్పాటు

ప్రస్తుతం హిందీ, ఇంగ్లీషుల్లోకి; తక్కిన భాషలను గూర్చి తర్వాత

న్యూఢిల్లీ, మార్చి 17: పార్లమెంటులో చర్చల సారాంశాన్ని ఇంగ్లీషు హిందీలలోనికి తర్జుమాచేసి సభ్యులకు అందజేసే నిమిత్తం పార్లమెంటు హిందీ మండలి ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకుంది.

ముందు ఇంగ్లీషు, హిందీ తర్జుమాలకు ఏర్పాట్లు జరిగినా, ముందు ముందు తక్కిన భాషలలోకి గూడా ఈ అనువాదం ఏర్పాట్లు జరగగలవని తెలుస్తోంది.

శ్రీ వి. బి. రాజుకు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి పదవి

పెమ్మరాజు వెంకట్రావు నిష్క్రమణ

హైదరాబాదు, మార్చి 18: మొన్నటి దాకా రాష్ట్రంలో ప్లానింగుమంత్రిగా వుండి, రాజీనామా ఇచ్చిన శ్రీ వి. బి. రాజును రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించారు.

ఇప్పుడు ఈ కార్యదర్శి పదవిలో వున్న శ్రీ పెమ్మరాజు వెంకటరావు ఆ పదవికి రాజీనామా ఇచ్చారు. ఆ రాజీనామాను శ్రీ పిడతల రంగారెడ్డి ఆమోదించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ నడుపుతున్న పత్రిక "ఆంధ్రశ్రీ"కి శ్రీ వెంకటరావు సంపాదకుడుగా వుంటూనే వుంటారు. అంతేగాక రాష్ట్ర కాంగ్రెస్ ప్రచురణ విభాగం అధిపతిగా గూడా పనిచేస్తూ వుంటారు.

రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శిగా తనచే ఇప్పుడు నియమించబడిన శ్రీ రాజు మంచి అనుభజ్ఞులని, కాంగ్రెస్‌ను ఉద్ధరించడంలో బ్రహ్మాండంగా పని చేస్తారని తాను అనుకుంటున్నానని శ్రీ రెడ్డి అన్నారు.

రాష్ట్ర కాంగ్రెస్‌కు ఇప్పుడు ఇద్దరు కార్యదర్శులు వున్నారు. ఇందులో ఒకరు - శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి - ఆంధ్ర ప్రాంతంజిల్లాల సంగతి, ఇంకొకరు - శ్రీ వి. బి. రాజు - తెలంగాణా జిల్లాల సంగతి చూసుకుంటూ వుంటారు. శ్రీ రామచంద్రారెడ్డి శాసన సభా వ్యవహారాల సంగతి చూస్తూ వుంటే, శ్రీ వి. బి. రాజు కాంగ్రెస్ సంఘం కార్యకలాపాల సంగతిచూస్తూ వుంటారు. మహిళా సంఘాలు, యువజన సంఘాలు, కిసాన్ సంఘాలు, కార్మికసంఘాలు, అన్నీ శ్రీ రాజు నేతృత్వంలో నడుస్తూ వుంటారు. ఇక నుంచి ఆ రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ముఖ్యమంత్రిని వారానికి రెండుసార్లు కలుసుకుంటూ వుంటుంది. ఇతర మంత్రులతో గూడా మాట్లాడుతూ వుంటుంది.

ఇదంతా నాగపూర్ తీర్మానాలను త్వరితగతిని అమలు జరపడానికిగాను జరుగుతుందని శ్రీ రంగారెడ్డి తెలియజేశారు.

కెనడా విదేశాంగ మంత్రి మృతి

అటావా, మార్చి 17: కెనడా విదేశాంగమంత్రి సిడ్నీ స్మిత్ ఆకస్మికముగా చనిపోయాడని, ప్రధాని జాన్ డీఫెన్‌బేకర్ ఇవాళ పార్లమెంటులో ప్రకటించారు.

సంతాపసూచకంగా పార్లమెంటు సమావేశం వాయిదాపడింది. ఈయన వయస్సు 62 సంవత్సరాలు.

మత్స్యవంశుల మహాసభ

హైద్రాబాదు, మార్చి 17: ద్వితీయ అఖిల భారత మత్స్యమందుల (నల్లమందులాంటివి) హైద్రాబాదులో మార్చి 21 నుండి 23 వరకు జరుగుతుంది. కేంద్ర ఆదాయ వ్యయాల మంత్రి డా॥ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

నేటి నుండి
విజయవాడ... శ్రీ లీలా మహల్‌లో
సిసిల్ బి. డి. మిల్లీస్ ప్రొడక్షన్, విస్టావిషన్ కలర్‌లో
'ది టెన్ కమాండ్ మెంట్స్'
రోజూ 2 ఆటలు మాత్రమే. సాయంత్రం 5 గం॥ రాత్రి 9-30 గం.
ప్రతి ఆదివారము, పండుగలకు ఉదయము 9 గం॥ల ఆటలు కలవు.
హెచ్చింపుధరలు.
ప్రదర్శనకు అంగీకరించిన 9 గం॥ 12 గం॥ మధ్య అడ్వాన్సు బుకింగ్. శాలలో సంపు...
NVKR Advtg.

విస్తృత సహకార సంఘాల నిర్మాణం

మార్చి ఆఖరుదాకా జరుగుతుందని వివరణ

నిడుజ్రోలు, మార్చి 14: విస్తృత సహకార సంఘాల నిర్మాణం 1959 మార్చి ఆఖరు దాకా జరుగుతుందనీ, ఆతరువాత వాటిని ఏర్పాటుచేసేందుకు కేంద్ర ప్రభుత్వంనుంచి సహాయం రాదనీ సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రారు శ్రీ ఆర్. గణపతి నాయుడు చెప్పారు. విస్తృత సహకార సంఘాలకు బదులు గ్రామీణ బ్యాంకులు ఏర్పాటు చేసే నిర్ణయం జరగలేదన్నారు. విస్తృత సహకార సంఘాలను ఏర్పాటుచేయడం మానివేయవలసినదిగా రాష్ట్రప్రభుత్వాలన్నింటినీ ప్రణాళికల నిర్వాయక సంఘం కోరిన సంగతి పాఠకులకు తెలిసినదే. (స్వ. వి.)

"కల్చరల్ క్లబ్"

విజయనగరంలో ఏర్పాటు

విజయనగరం, మార్చి 15: మహారాజా కళాశాలలోని కొందరు విద్యార్థులు కలసి నెలకొల్పిన "కల్చరల్ క్లబ్"కు కళాశాల ఆంగ్లోపన్యాసకులు శ్రీ కోణం అప్పలస్వామి నిన్న ప్రారంభోత్సవం చేశారు. సభకు డాక్టరు బి. వి. సంజీవరావు అధ్యక్షత వహించారు. "విద్యార్థులు రాజకీయాలలో పాలొనడం సమంజసం కాకపోయినా, రాజకీయ దృక్పథాలను మాత్రం చదివి ఎప్పటికి అప్పుడు తెలుసుకుంటూ వుండడం ఎంతయినా అవుసరం" అని డాక్టరు సంజీవరావు అన్నారు. సభను శ్రీ అప్పలస్వామి ప్రారంభించారు. తరువాత "కల్చరల్ క్లబ్"కి కొందరు విద్యార్థి యువకులతో ఒక కార్యవర్గం ఏర్పాటైనది. (స్వ. వి.)

రాజమండ్రి రోటరీ క్లబ్బు

రాజమండ్రి, మార్చి 14: రాజమండ్రి రోటరీసంస్థ వార్షిక సర్వసభ్య సమావేశం మొన్న సాయంత్రం శ్రీ అవసరాల రామారావు (శాసన మండలి సభ్యులు) అధ్యక్షతన జరిగింది. 1959-60కి ఈ క్రింది పాలకవర్గం ఎన్నికైనారు. శ్రీ కె. వి. యస్. రామారావు (అధ్యక్షులు), శ్రీ జత్తా వెంకటరాజు (ఉపాధ్యక్షులు), శ్రీ గుడుపూడి శోభనాచలపతిరావు (కార్యదర్శి), శ్రీ వి. వి. జావా (కోశాధికారి), శ్రీ కె. నాగిరెడ్డి (దళాధిపతి). (స్వ. వి.)

గుడివాడ పూర్వ విద్యార్థి సంఘం కృషి

గుడివాడ, మార్చి 9: గుడివాడ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం, వారిపేరిట ఒకధర్మవనం నిర్మించడానికి కొంత డబ్బు ప్రోగు చేయటం జరిగింది. హైస్కూలు భవనాలు జీర్ణావస్థలో వున్నవి. ఇంకా తగినంతడబ్బు సమకూరకనే భవననిర్మాణం మొదలు పెట్టటం సాధ్యంకాదనీ, ఇతర రాష్ట్రాల్లోనూ, ఈ రాష్ట్రంలోని ఈ హైస్కూల విద్యార్థులు వారి కష్టార్జిత ధనం మరణం లోనూ, ఇతర విధాలా తోడ్పడాలని సంఘ కార్యదర్శి డా॥ తుమ్మలపల్లి రామేశ్వరరావు కోరుతున్నారు.

కొవ్వూరులో కుట్టుపని శిక్షణ కేంద్రం

కొవ్వూరు, మార్చి 18: కొవ్వూరు పంచాయతీ సమితి ఆధ్వర్యాన నెలకొల్పిన స్త్రీల కుట్టుపని శిక్షణ కేంద్రానికి సమితి అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు ప్రారంభోత్సవము చేశారు. సభకు డాక్టర్ పి. ముకుందమ్మ (సివిల్ అసిస్టెంట్ సర్జన్, కొవ్వూరు) అధ్యక్షత వహించారు.

స్త్రీ సంక్షేమ శాఖాధికారిణి కుమారి కె. తిల్లోత్తమ శిక్షణకేంద్ర లక్ష్యాలను వివరించారు.

అభివృద్ధికాళ్ళ పుడ్యోగి శ్రీ జి. వెంకటస్వామి మాట్లాడుతూ ఈ శిక్షణ కేంద్రంలో సంవత్సరానికి ఇరవై మందికి శిక్షణ ఇస్తారని వివరించారు.

ఈ శిక్షణ కేంద్రంలో 8 కుట్టుమిషన్లూ, ఒక ఎంబ్రాయిడరీ మిషనూ వున్నవి. (స్వ. వి.)

శ్రీరామాలయ మంటపంకు విరాళం

భద్రాచలం, మార్చి 11: భద్రాచల శ్రీరామాలయం పునరుద్ధరణకార్యక్రమాలలో ఒకటైన ముఖ మంటపమునకు తలవరాళ్లు వేర్చేందుకు పశ్చిమ గోదావరి జిల్లా కణితివాడ జమీందారు శ్రీ నరసింహారావు రు 7000 విరాళం పంపినట్లు శ్రీ రామాలయ పునరుద్ధరణ కార్యదర్శి తెప్పారు.

శ్రీరామాలయము నందు పునరుద్ధరణ కార్యక్రమాలు త్వరితగతిగా జరుగుతున్నవి. (స్వ. వి.)

ఎర్రగొండపాలెం ప్రాంతంలో స్ఫోటకం

మార్కాపురం, మార్చి 18: మార్కాపురం తాలూకా యెర్రగొండపాలెం గ్రామంలోనూ దాని చుట్టుపట్ల గ్రామాలలోనూ నెల రోజులుగా స్ఫోటకం వ్యాధి ఉన్నది. అధికారులు వ్యాధి నిరోధకమందులు విరివిగా ఇస్తున్నారు. వ్యాధి అదుపులోకి రావడంలేదు. ఇప్పటికి సుమారు 50 మందికి వ్యాధి సోకింది. 8 మంది మరణించారు. జిల్లా ఆరోగ్యశాఖాధికారులు వచ్చి తనిఖీచేసి తగు సూచనలనిచ్చారు. (స్వ. వి.)

సమష్టి వ్యవసాయం

తప్పదని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని వివరణ

కర్నూలు, మార్చి 12: నాగపూర్ కాంగ్రెసు తీర్మానం ప్రకారం రాష్ట్రంలో సమష్టి వ్యవసాయ విధానం తప్పకుండా అమలులోకి వస్తుందని పట్టణకాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి నిన్న అన్నారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, కోశాధికారి శ్రీ వి. గిడ్డయ్య, పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య, శ్రీయుతులు సలాంఖాన్, గనీఖాన్, ఆర్. వి. శేషాద్రిగారలు సమావేశంలో పాల్గొన్నారు.

డెమోక్రటిక్ పార్టీ ఏర్పడినందువల్ల రాష్ట్రంలో కాంగ్రెసు బలహీనపడిందనేమాట నిజంకాదని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రంగారెడ్డి వివరించారు. నాగపూర్ కాంగ్రెసు తీర్మానాలను ప్రజలకు బాగా తెలియచెయ్యడానికి జరుగుతున్న కృషిని వివరించారు సెలకు పదిరోజులయినా గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవలసినదిగా జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. కర్నూలు జిల్లా కాంగ్రెసు కృషిని ప్రశంసించి ఇంకా బాగా పనిచేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

రేపల్లెలో కొత్త సినిమా హాలు ప్రారంభోత్సవం

రేపల్లె, మార్చి 7: రైలుపేటలో ఆధునికి పరికరాలతో నూతనంగా నిర్మించిన 'అశోక్ మహల్' సినిమా భవనానికి శ్రీ కొజ వెంకటరామయ్య నిన్న ప్రారంభోత్సవం చేశారు. గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఉన్నవ చింపయ్య ఆహ్వానితులకు స్వాగతం చెప్పారు. శ్రీ కొట్రగడ్డ శ్రీనివాసరావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ చెరుకూరి పూర్ణ చంద్రరావు (విజయా పిక్చర్సు అధినేత) చిత్ర ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు. పై ముగ్గురికి అశోక్ థియేటర్సువారు స్వాగతపత్రం సమర్పించారు. శ్రీయుతులు గొల్లపూడి విజయరామయ్య, కవిసామ్రాట్ నోరి నరసింహశాస్త్రి, కొండూరి సీతారామయ్య, కొరటాల సత్యనారాయణగారలు ప్రసంగించారు. శ్రీ ఉన్నవ చింపయ్య వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

బుండారుపల్లి పాఠశాలకు విరాళం

బుండారుపల్లి, మార్చి 16: గుంటూరు తాలూకా బుండారుపల్లి గ్రామస్థుడు శ్రీ చాగంటి పుల్లయ్య ఈ నెల 11వ తేదీన బుండారుపల్లి గ్రామంలో ఒక భవనాన్నీ ఎకరం 17 సెంట్ల మెట్ట భూమినీ బోర్డు ప్రాథమిక పాఠశాల కోసం గుంటూరుజిల్లాబోర్డుకు విరాళంగా స్వాధీన పరచారు. కొత్త భవనంలోకి పాఠశాలను ఈ నెల 16న మార్చారు.

శ్రీమతి పిన్నింటి బాలా త్రిపురసుందరి వితరణ

ముంగండ, మార్చి 8: గ్రామంలో పిల్లల పాఠ్యపుస్తకాలకు శ్రీమతి బాలా త్రిపురసుందరి రూ 300 విరాళం ఇవ్వాలని నిర్ణయించారు. గ్రామంలో విద్యాసంస్థలకు గత ఆరేడు, ఆపైబడిన కలిసి రూ 12,000 ల విరాళంగా ఇచ్చిన సంగతి పాఠకులకు విదితమే. ఆమె ఔదార్యాన్ని పంచాయతీ అధ్యక్షులు శ్రీ సుపర్ల సూర్యనారాయణ, తదితర గ్రామస్థులు కొనియాడారు.

గుంటూరుజిల్లా సహకార కేంద్రబ్యాంకు డైరెక్టర్లు

తెనాలి, మార్చి 5: జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ల సమావేశం శ్రీ కుంచెల వెంకటరాజు అధ్యక్షతన జరిగినది. బ్యాంకు అధ్యక్షులుగా శ్రీ అలపాటి వెంకటరామయ్యను, ఉపాధ్యక్షులుగా శ్రీ బెనిగళ్ళ సత్యనారాయణరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు: కుంచెల వెంకటరాజు, చీనుపల్లి రెడ్డి సుబ్బారావు, పట్టాభి వెంకటేశ్వర్లు, కొడ్డా గంగిరెడ్డి, కసుకుర్తి వెంకటబసవయ్యగార్లు. శ్రీ అలపాటి వెంకటరామయ్య కొల్లిపర వ్యాయామ బ్యాంకు అధ్యక్షులుగా ఎన్నుకోబడిన సందర్భంలో బ్యాంకు ఉద్యోగులు వారి గౌరవార్థం అల్పాహారవిందు గావించారు. జిల్లాకాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ ఉన్నవ చింపయ్య శ్రీ వెంకట్రామయ్యను అభినందించారు.

ఆచంట గ్రామంలో ఉత్సవాలు

పెదపాలెం, మార్చి 12: ఆచంట గ్రామంలో శ్రీ రామేశ్వరస్వామివారి ఉత్సవాలు ఈ నెల 5 నుంచి 7దాకా జరిగినవి. శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు పాటకచ్చేరీ, శ్రీ నిడదవోలు అచ్యుత రామయ్య బుర్రకథ జరిగినవి. శ్రీ కె. వి. వి. నరసింహాచార్యులు రామాయణోపన్యాసాలు ఇచ్చారు. (స్వ. వి.)

మార్కాపురం, మార్చి 5: శ్రీ గోనుగుంట్ల పేరయ్య నేటి ఉదయం మరణించారు. ఒక వైపు శివ మనదద్దయింటి జనం దుఃఖిస్తూ ఉండగా ముగ్గురు దొంగలు యింటిలో జొరబడగా వచ్చిన వారు అలికిడి గమనించి ముగ్గురినీ పోలీసులకు ఒప్పగించారు. స్వ. వి.

జనతా ఎక్స్‌ప్రెస్

కొవ్వూరు న్యాయపోరాటం విజ్ఞప్తి

కొవ్వూరు, మార్చి 18: ఏప్రిల్ మొదటితేదీనుంచి కొవ్వూరు రైలుస్టేషనులో జనతా ఎక్స్‌ప్రెస్, 45, 46 నంబర్ల బ్యాసింజర్లను నిలపడం మానివెయ్యాలని రైల్వే అధికారులు నిర్ణయించారు. అట్లా నిలిపివేస్తే కొవ్వూరు ప్రజలకు చాలా అసౌకర్యం కనుక ఇప్పటిమాదిరిగానే ఇకముందు కూడా కొవ్వూరు రైలుస్టేషనులో పైన వివరించిన రైళ్ళు ఆగేవిధంగా చేయవలసినదిగా రైల్వే అధికారులకు కొవ్వూరు న్యాయవాదుల సంఘం విజ్ఞప్తి చేసింది. సమావేశానికి శ్రీ చామర్తి లక్ష్మీవెంకటరమణరావు అధ్యక్షత వహించారు. తీర్మానం ప్రతిని రైల్వే అధికారులకూ, పార్లమెంటు సభ్యులకూ పంపించారు. (స్వ. వి.)

భీమునిపట్టణం పురపాలక సంఘం

భీమునిపట్టణం, మార్చి 10: పాఠ్యపుస్తకాల నిర్మాణానికి, భూమి స్వాధీనం చట్టం ప్రకారం "హవేలి స్థలాన్ని" స్వాధీనం చేసుకోవాలని ఇటీవల జరిగిన భీమునిపట్టణం పురపాలకసంఘ సమావేశంలో తీర్మానించారు. ఈ స్థలాన్ని కొనేందుకు రు 2,500 విరాళం ఇస్తానని పురపాలకసంఘ సభ్యుడు శ్రీ దాసు సత్యనారాయణ వ్రాసీఇచ్చినందుకు పురపాలక సంఘం కృతజ్ఞత తెలియజేసింది.

కాశీ ఆంధ్రవిద్యార్థి సమితి

కాశి, మార్చి 10: కాశి ఆంధ్ర విద్యార్థి సమితి 80 వ వార్షికోత్సవం ఈ నెల 7 వ జరిగింది. డాక్టర్ సుబుద్ధి అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ ఎన్. బాలకృష్ణారెడ్డి కార్యదర్శి నివేదిక చదివారు. సుమారు 250 మంది ఆంధ్ర విద్యార్థులు కాశి విశ్వవిద్యాలయంలో విద్య నభ్యసిస్తున్నారు. ఆంధ్ర విద్యార్థులు పండితి మదనమోహన మాలవ్యా, డాక్టరు జోషీ, ఆచార్య వి. వి. నార్లికర్ వంటి ప్రముఖుల ప్రేమాభిమానాలను చూరగొన్నారనీ, కాశి విశ్వవిద్యాలయంలో పేరుప్రతిష్టలు సంపాదించారని చెప్పారు.

సెంట్రల్ హిందూ కళాశాల ప్రధానాధ్యాపకుడు ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త ఆచార్య వి. వి. నార్లికర్ ఆంధ్ర విద్యార్థుల మేధాసంపత్తిని, ఆదర్శకృషినీ కొనియాడారు.

డాక్టర్ బి. పటరాజన్ దేశసమిష్టి అభ్యుదయానికి విద్యార్థులు కృషిచేయాలనీ, ఆంధ్రులు చాలా ఉద్రేకపరులనీ అన్నారు.

ఆటల పోటీలలో, సాంస్కృతిక పోటీలలో నెగ్గినవారికి బహుమతులు శ్రీమతి నార్లికర్ పంచిపెట్టారు.

ట్రాక్టరుక్రిందపడి బాలుని మరణం

తణుకు, మార్చి 16: కుంద్రాజపరం గ్రామంలో చెరుకుతోనిండిన ట్రాక్టరు క్రిందపడి 10సంవత్సరాల బాలుడు మరణించాడు. ఈ సందర్భంలో పోలీసులు ఒకరిని అరెస్టుచేసి దర్యాప్తు జరుపుతున్నారు. (స్వ. వి.)

వేముల కాలవ పంపింగ్ పథకం

కొవ్వూరు ప్రాంత రైతుల కృషి

కొవ్వూరు, మార్చి 18: కొవ్వూరు పంచాయతీ సమితి ఏరియాలో నున్న చాగల్లు, కలుపూరు, మార్కొండపాడు రైతులు నిన్న కంకరుమిల్లి గ్రామంలో సమితి అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు అధ్యక్షతన సమావేశమై వేముల కాలవ ఇరిగేషను సహకార పంపింగు స్కీము ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించారు.

రైతులు యిప్పటికి రు 70 వాటా పెట్టుబడిగా వసూలు చేశారు. ఈ పథకం వల్ల 1000 ఎకరాల భూమి లిఫ్ట్ యిరిగేషన్ పద్ధతిపై సాగుబడిలోనికి వస్తుంది. మొత్తం పథకం పూర్తి అయితే 4000 ఎకరాలు దీని క్రింద సాగుకు తీసుకురావచ్చును.

మాధ్యమిక పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం

రాజమండ్రి, మార్చి 9: పుర మాధ్యమిక పాఠశాల పూర్వవిద్యార్థి సంఘ వార్షికోత్సవం శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి అధ్యక్షతన జరిగింది. పూర్వ విద్యార్థి సంఘం తరపున శ్రీ పోతుల వీరభద్రరావు ఇటీవల జరిపిన ఛాంపియన్ షిప్ సాధించిన ఆంధ్ర సింహం శ్రీ మాదిరెడ్డి వెన్నకేశవరావుకు, హైదరాబాదులో పరిమత్తునే ఉత్తమ రచయితగా ఎన్నికైన శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ (హాస్య బ్రహ్మ కీ. శే. భమిడిపాటి కామేశ్వరరావు కుమారుడు) కు సన్మానం గావించారు. సన్మానితులను పూలమాలాలంకృతులజేసి చందన తాంబూలాలూ నూతన వస్త్రాలతో గౌరవించారు. శ్రీ ఎ. యల్. భాస్కరరావు సన్మానితుల కళా సామర్థ్యాలను వివరించారు. శ్రీ గండం సీతారామాంజనేయులు ప్రసంగించారు.

శ్రీయుతులు మాదిరెడ్డి, భమిడిపాటి సన్మానాలకు సముచిత రీతిని సమాధాన మిచ్చారు. కుమారి గుర్రాల శారదాదేవి బహుమతులను పంచిపెట్టారు.

సంఘ కార్యదర్శి శ్రీ ఆబోతులు అబ్బిరాజు వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

ఖరగ్‌పూర్ ఆంధ్ర విజ్ఞాన సమితి

ఖరగ్‌పూర్, మార్చి 5: ఖరగ్‌పూర్ నటులం దరికీ అనుకూలంగానూ, ప్రజాసాంఘికులకి మార్గదర్శకంగానూ యీ సంవత్సరం ఏప్రిల్ నెలలో ఆంధ్ర విజ్ఞానసమితి 'నాటికోత్సవాలు' నిర్వహింప నిశ్చయించింది.

ఈ పోటీల్లో రాష్ట్రోత్తర ఆంధ్రలోని అన్ని ప్రముఖులూ పాల్గొనవచ్చును. పోటీలోని విశేషములకు యీ క్రింది రజతపాత్రలు బహూకరిస్తారు.

ఉత్తమ ప్రదర్శన: శ్రీ కె. వి. తిలక్ (అనుపమ ఫిలిమ్స్) గారి రోలింగ్ షీల్డ్.

ఉత్తమ నటుడు: శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గారి రజత పాత్ర (రోలింగ్)

ఉత్తమ స్త్రీ పాత్ర: శ్రీ చిత్తూరు వి. నాగయ్య గారి రజత పాత్ర (రోలింగ్)

ఇవికాక అనేకమైన ప్రత్యేక బహుమతులు గలవు.

ఆకాశవాణి

శుక్రవారం, మార్చి 20

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 వి. వి. నీలారాయ్: వీణ 7-40 గాంధీ చర్చ (విజయవాడనుండి రిలే) 8 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 కన్నియాలాల్: భజన్.

మ॥ 12-30 స్త్రీసంసార్ (హిందీ) 1 కార్మికుల కార్యక్రమము 1-50 గ్యానీ, బృందం: భజన్ 1-50 తె. వా. 2 వీణ 2-10 ఉ. వా. 2-30 విశేష.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 రూపకము (ఉర్దూ) 6-45 సుగమసంగీత్ 7 తె. వా. 7-15 గాంధీ చర్చ (హిందీ) 7-30 కర్ణాటకసంగీత కచేరీ 8 ఆం. వా. 9-15 ఉ. వా. 8-30 లలితసంగీతం (విజయవాడనుండి రిలే) 8-30 ఆశాలతా పుల కర్ణి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరకు.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 వి. వి. నీలారాయ్: వీణ 1 ఎ వరకు 1-50 తె. వా. 2 ఎ వరకు 2-10 వీణ.

(60.14 మీటర్లు)

సా॥ 6 ఎ వరకు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 తె.వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎ వరకు 8-1 విజయవాడనుండి రిలే 9-30 ఎ వరకు 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 వాద్య సంగీతం 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 వి.వి. నీలారాయ్ (హైదరాబాద్ నుండి రిలే) 7-40 గాంధీచర్చ భజన్ 8 ఆ. వా. 8-15 హిం. వా.

మ॥ 12-30 అంబటిపూడి శ్రీరామమూర్తి వయొలిన్ 1 కార్మికుల కార్యక్రమము 1-30 శ్రీమతి సంగీతం 1-50 తె. వా.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 తె.వా. 7-30 హైదరాబాద్ నుండి రిలే 9 ఆం.వా. 9-15 కొనుక (నాటిక) రచన: వి.వి.: రామనాథం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(819.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7 తుదిప్పొడల్ గళ్ 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 తేనెళ్ళమున వార్తలు 7-30 తిరుచ్చిరిలే 8 మధురగీతం.

మ॥ 1 భూదేవి నిగళ్ 1-30 గాన మంజరి 1-40 హిందీలో వా॥ 1-50 గీతమంజరి 2 తమిళమున వార్తలు.

సా॥ 5-30 వీణ 5-45 గాంధీచర్చ (తమిళ) 6 భజన్ 6-05 ప్రాంతీయ శెయిదిగళ్ 6-15 గ్రామనిగళ్ (తిరుచ్చినుండి రిలే) 7-15 తమిళమున వార్తలు 7-30 ఎం. ఎం. దండపాణి దేశికర్ 9 వాద్య కచేరీ 9-30 మెల్లిశై మెట్టుగళ్ 9-45 సంగీతామృతం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.8, 41.82 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ వరకు 7 తె. వా. 7-15 సంగీతమంజరి 7-30 ఎ వరకు 8 ఆంగ్ల. వార్తలు.

(211.8, 31.28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమము 1 కదంబం 1-30 ఆంగ్ల. వా. 1-40 గీతమంజరి 1-50 తె. వా. 2 లలిత సంగీతం.

(211.8, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతము 5-50 స్థానిక ప్రకటనలు 6 ఆంగ్ల. వా. 6-05 ఎ వరకు 6-15 పంచామృతం 6-30 కామాక్షి సుబ్రహ్మణ్యం 7 తె. వా. 7-15 సంగీతమాల 7-30 ఎ వరకు 9 ఆంగ్ల. వా. 9-30 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

దివిసీమ గ్రామాలకు మంచినీటి పథకం

చల్లపల్లి మండల కాంగ్రెసు విజ్ఞప్తి

చల్లపల్లి, మార్చి 6: దివి తాలూకాలో గ్రామీణ మంచినీటి సప్లయి పథకం అమలు జరిపించ వలసినదిగా ప్రభుత్వానికి చల్లపల్లి మండల కాంగ్రెసు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. శ్రీ కొర్రపాటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. దివి తాలూకాలో మంచినీటి సప్లయి పథకం అమలు జరపడానికి సౌకర్యాలనూ, పథకానికి డబ్బు సమకూర్చే మార్గాలనూ శ్రీ మాగంటి రాధాకృష్ణశర్మ వివరించారు.

రాజోలు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

రాజోలు, మార్చి 10: రాజోలు బోర్డు ఉన్నత పాఠశాల పారస్వత వ్యాయామ సంఘముల వార్షికోత్సవం సందర్భంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఇరుకుసత్యనారాయణపతకోత్సవం చేశారు. బాలబాలికలకు విద్యార్థి నాయకుడు దాట్ల విజయేంద్రవర్మ మిఠాయిలను పంచిపెట్టినారు. ఉపాధ్యాయుల ఆటలపోటీలు జరిగినవి. బహిరంగసభకు శాసనమండలి సభ్యుడు శ్రీ రుద్రరాజు రామలింగరాజు అధ్యక్షత వహించారు. బాలభటుల చిరంజీవి భాస్కరాజు శ్రీనివాసరావు ప్రార్థనచేశారు. ఈ ఉన్నత పాఠశాలలో చిరకాలము ఉపాధ్యాయులుగా పనిచేసి రిటైరయిన శ్రీ రామలింగరాజు తెలవర్ణ చిత్రాన్ని శ్రీ రామలింగరాజు ఆవిష్కరించారు. ఈ చిత్రాన్ని విద్యార్థులచే పాఠశాలకు బహూకరించారు. దీనిని ఈ పాఠశాలలోనే విద్యనభ్యసించి మంచి చిత్రకారునిగా ఖ్యాతినార్జించిన శ్రీ మల్లాది సూర్యం చిత్రించినారు. పాఠశాల సారస్వత సంఘ కార్యదర్శి శ్రీ ఉన్నవ రామమూర్తి ఈ సంవత్సరం పాఠశాలలో జరిగిన కార్యక్రమాలను సమీక్షించారు. అమలాపురంలోని శ్రీ భానోజీరామర్సు కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రి ప్రసంగించారు. వారికి ఖద్దరుశాలువా బహూకరించారు. డాక్టరు కె. టి. రాజారావు, శ్రీయుతులు వేదుల వెంకటరావు ఆర్. వెంకటస్వామి, ధరణీ ప్రగడ రామచంద్రమూర్తి గారలు కూడా ప్రసంగించారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను శ్రీ నున్న నారాయణరావుపంచిపెట్టారు. తమ కుమార్తె అనసూయబాయ్ జ్ఞాపకార్థం రెండు బహుమతులను విద్యార్థులకు శ్రీ ఆసుంచి రామారావు ఇచ్చారు. డాక్టరు కె. టి. రాజారావు, శ్రీయుతులు ఆరుమిల్లి గంగయ్య, జి. గణపతిగారలు తలా ఒక బహుమతి విద్యార్థులకు ఇచ్చారు.

శ్రీ కస్తూరి విజయ సారథి తమ పెంపుడు తిల్లి వండ్రులు రఘుపతి సత్యవతమ్మగారల జ్ఞాపకార్థం రు 50 ఖరీదు చొప్పున బహుమతులను ఇచ్చారు. ప్రతి యేడు ఇదే విధంగా బహుమతులు ఇస్తామన్నారు. శ్రీ గన్నవరపు సూర్యనారాయణశర్మ సోదరులు తమ తండ్రి సుబ్బారావు జ్ఞాపకార్థం ఒక ప్రత్యేక బహుమతి ఇచ్చారు. వ్యాయామక్రీడలలో మొదటివాడుగా గెలుపొందిన చిరంజీవి తక్కెళ్లపాటి ఆంజనేయులుకు ఒక రజత పతకము, బుర్రకథ బాగా చెప్పినందుకు శ్రీ కొమరగిరి రెడ్డయ్యకు ఒక బహుమతినీ పూర్వ విద్యార్థుల తరఫున శ్రీ కందుల సత్యప్రసాదరావు ఇచ్చారు. వినోద కాలక్షేపం జరిగింది.

నంబూరు ఉన్నత పాఠశాల

నంబూరు, మార్చి 10: గుంటూరు జిల్లా నంబూరు బోర్డు ఉన్నతపాఠశాల వార్షికోత్సవం సందర్భంలో శ్రీ ఎమ్. వెంకటాచలం పతాకోత్సవం చేశారు. రెండవరోజు సభకు శ్రీ పల్లెపూర్ణ ప్రజ్ఞాచార్యులు అధ్యక్షత వహించారు. విద్యార్థులకు బహుమతులను పంచిపెట్టారు. ఎస్. సాంబశివరావుకూ, మహమ్మదాలీకి పతకాలను బహూకరించారు. నాటక ప్రదర్శన జరిగింది. బాగా నటించిన శ్రీ ఎస్. ఖాదర్ సాహెబ్‌కూ, హార్మోనియం వాయించిన శ్రీ కొసుమంచు శ్రీరాములుకూ ప్రత్యేక రజత పాత్రలను బహూకరించారు.

ఆల్కాట్‌తోట నివాసుల సమస్యలు

రాజమండ్రి, మార్చి 15: గోదావరి గట్ల వెడల్పు ఎక్కువచేస్తే రాజమండ్రి ఆల్కాట్‌తోటలో ఇండ్లస్థలం కొల్పోయే జమీనుల సభ ఈనెల 10 న శ్రీ జి. ఎస్. బాలాజీదాస్ అధ్యక్షతన జరిగింది. ఈ పథకాన్ని అమలు జరిపితే ఇండ్లు కొల్పోయే కార్మికులకు ప్రభుత్వమే వేరే స్థలాలను చూపించడం అవసరమని శ్రీ బాలాజీదాస్ తమ ప్రసంగంలో అన్నారు. ఇండ్ల యజమానుల వద్దనుంచి ఎంతెంత స్థలం ప్రభుత్వం స్వాధీనం చేసుకోదలచినదీ స్పష్టం చేయవలసినదిగా కోరుతూ ఒక తీర్మానం చేశారు. ఈ సమస్యలను గురించి అధికారులతో సంప్రదించేందుకు ఈ కింది ఉపసంఘాన్ని ఏర్పాటుచేశారు. అధ్యక్షుడు-శ్రీ జి. ఎస్. బాలాజీదాస్ సమావేశకర్త-శ్రీ మూసా సూర్యనారాయణ కోశాధికారి-శ్రీ కప్పల పెదశేషయ్య, సభ్యులు-శ్రీయుతులు పి. శంకరయ్య, మద్దా వెంకన్న, పి. దేవదానం, కె. చిన శేషయ్యగారలు. (స్వ. వి.)

కుప్పం తాలూకా అవసరాలు

ముఖ్యమంత్రికి శ్రీ డి. రామబ్రహ్మం విజ్ఞప్తి

హైదరాబాదు మార్చి 17: శాసన సభాసభ్యుడు శ్రీ డి. రామబ్రహ్మం ఇటీవల ముఖ్యమంత్రిని కలుసుకొని కుప్పం తాలూకాలో అమలు జరుగవలసిన కార్యక్రమాలు గూర్చి ఒక నివేదిక సమర్పించారు.

గిరివాసయ్య ఒడ్డు నీటి పారుదల పథకం కొంగపల్లి వద్ద మరి ఒక పంపింగ్ కేంద్రమును వెంటనే అమలు జరపాలని నివేదికలో కోరారు.

అంతేగాక కుప్పం ప్రాంతంలో విత్తనాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి, కుప్పంనుండి తిరుపతి, కోలారులకు బస్సు రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ, విద్యుచ్ఛక్తి పంపులకు ధరావతు మొత్తాన్ని మరల ఇరవై రూపాయలకు తగ్గించాలనీ కూడ అభ్యర్థించారు.

ఆంధ్రప్రదేశ్ వైద్యమండలి సమావేశం

గుంటూరు, మార్చి 9: ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి ఐదవ సమావేశం వైద్యశాఖ డైరెక్టరు మేజరు కె. ఎన్. రావు అధ్యక్షతన జరిగింది. ఆసుపత్రుల అభివృద్ధి తదితర అంశాలను పరిశీలించారు.

రాష్ట్ర వైద్య పరిశోధన మండలి కూడా సమావేశమై వైద్య కళాశాలలో అమలు జరుగుతున్న వివిధ పథకాల సంగతి సందర్భాలను చర్చించింది. కొన్ని కొత్త పథకాలను మంజూరు చేశారు. (స్వ. వి.)

ముస్తాబాదులో టెలిఫోన్ సౌకర్యం

హైదరాబాదు, మార్చి 18: ముస్తాబాదులో పబ్లిక్ కాల్ టెలిఫోన్‌ను ఈ నెల మొదటితేదీనఏర్పాటుచేశారు. కెజవాడ ఎక్స్‌ఛేంజితో దానిని కలిపారు.

కడప మండీబజారులో ఈనెల 8-న పబ్లిక్ కాల్ టెలిఫోన్ ఏర్పాటు చేశారు.

బక్కారా ఆంధ్ర సంఘం వార్షికోత్సవం

బాక్సారా, మార్చి 11: బాక్సారా ఆంధ్ర సంఘం వార్షికోత్సవం కలకత్తా ఆంధ్ర సంఘం అధ్యక్షుడు శ్రీ డి. జి. శర్మ అధ్యక్షతన జరిగింది. సంఘానికి సొంత భవనం నిర్మించే కృషిలో పరాయపడ్డవలసినదిగా దాతలకు బాక్సారా (హోరాజిల్లా) ఆంధ్ర సంఘం అధ్యక్షుడు శ్రీ సుపర్ల సూ

నిడుబ్రోలు సహకార విక్రయశాల

గిడ్డంగులకు ప్రారంభోత్సవం

నిడుబ్రోలు, మార్చి 14: నిడుబ్రోలు సహకార విక్రయశాల గిడ్డంగులకు సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రారు శ్రీ ఆర్. గజపతినాయుడు గురువారం ప్రారంభోత్సవం చేశారు. సభకు జిల్లా కలెక్టరు శ్రీ ఎమ్. ఎ. హాలీమ్ అధ్యక్షత వహించారు. సహకార విక్రయశాల కార్యదర్శి శ్రీ జి. రామకోటేశ్వరరావు నివేదిక చదివారు. గిడ్డంగుల నిర్మాణానికి యా 19,000 అయినదని వివరించారు.

సభికులకు శ్రీ కె. విశ్వనాథం స్వాగతం చెప్పారు. సహకార సేద్యం భారతీయులకు కొత్తదికాదని శాసనసభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య తన ప్రసంగంలో అన్నారు. రైతులపై ఒత్తిడిచేస్తారనే సూచనేమీ లేదు గనుక ప్రయోగాత్మకంగా సేవాసహకార సంఘాల ఏర్పాటుకు అనుమతి స్తే సత్ఫలమేమి టన్నారు. ఉమ్మడి వ్యవసాయ విధానాన్ని విమర్శిస్తూ ప్రసంగించారు. శ్రీ జి. ఎల్. నారాయణ, బాపట్ల తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. ఎ. ప్రసాదరావు, సహకార సంఘాల డెప్యూటీ రిజిస్ట్రారు శ్రీ జి. వి. శ్రీనివాసులు నాయుడుగారలుకూడా ప్రసంగించారు.

సహకార విక్రయశాల కృషిని జాయింట్ రిజిస్ట్రారు ప్రశంసించి, పిలైన సహాయం చేయుస్తానన్నారు. శ్రీ కె. విశ్వనాథం వందన సమర్పణ చేశారు. స్వ. వి.

మోటారులో ప్రణాళిక ఉత్సవాలు

గుడివాడ, మార్చి 10: శ్రీ నాగేశ్వరస్వామివారి కళ్యాణోత్సవం సందర్భంలో మోటూరు సమాజ వికాస కేంద్రంఆధ్వర్యాన ప్రణాళికోత్సవాలు జరిగినవి. శ్రీ నూకల వెంకటరామయ్య పతాకోత్సవం చేశారు. సభకు శ్రీ మోపర్రు దాసు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు జి. వి. చలపతిరావు, ఆర్. జనార్దనరావు, ఎన్. ఆర్. ఆంజనేయులు, టి. పి. ఎన్. రామభద్రాచార్యులు గారలు ప్రసంగించారు. వస్తుప్రదర్శనలూ, ఆటలపోటీలూ జరిగినవి. రెండవ రోజు సభకు శ్రీ మాడపాటి వీరరాజు అధ్యక్షత వహించారు. డాక్టరు త్రిపురనేని వెంకటేశ్వరరావు, వి. వి. రంగా, జి. రాధాకృష్ణ గారలు ప్రసంగించారు. ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులను శ్రీ ఘంటా కృష్ణమూర్తి పంచిపెట్టారు. నాటక ప్రదర్శన, బుర్రకథ తదితర కార్యక్రమాలు జరిగినవి. (స్వ. వి.)

పెద్దదోర్నాలలో ఉత్సవాలు

మార్కాపురం, మార్చి 10: ఎర్రగొండపాలెం అభివృద్ధి కేంద్రానికి చెందిన పెద్దదోర్నాల గ్రామంలో ఉత్సవాల అభ్యుదయోజున జరిగిన సభలో కేంద్రం ప్రభుత్వ ప్రచారశాఖ ఉద్యోగి శ్రీ డి. కృష్ణారావు ప్రసంగించారు. అభివృద్ధిపనులను జరిపించటంలో సహకరించి వలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అభివృద్ధిశాఖ ఉద్యోగి శ్రీ పి. శ్రీనివాసులు నాయుడు, శ్రీయుతులు ఆనందరావు, పాయ్యాల్. ఆంజనేయులు శ్రీమతి ఆదిలక్ష్మి తదితరులు ప్రసంగించారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వచ్చా వెంకటనుబ్బయ్య పంచిపెట్టారు. (స్వ. వి.)

ఏలూరు పాడులో గ్రామ నాయకుల శిక్షణ

ఆకివీడు, మార్చి 10: ఆకివీడు అభివృద్ధి కేంద్రానికి చెందిన ఏలూరు పాడులో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం ఈనెల 5 నుంచి రెండురోజులు జరిగింది. శ్రీ కనుమూరి కృష్ణంరాజు పతాకోత్సవం చేశారు. శిబిరాన్ని జిల్లా ప్రణాళికలశాఖ అధికారి శ్రీ కె. రామాచారరెడ్డి ప్రారంభించారు. సభకు శ్రీ గోకరాజు రంగరాజు అధ్యక్షత వహించారు. నరసాపురం అసిస్టెంట్ కలెక్టరు శ్రీ ఎస్. కె. సింగ్. భీమవరం తహసీల్దారు శ్రీ వీర్రాజు, అభివృద్ధిశాఖ ఉద్యోగి శ్రీ కె. ఎస్. చలం, ప్రచారశాఖ ఉద్యోగి శ్రీ గోపాలకృష్ణమూర్తి ప్రసంగించారు. 7 వ తేదీ సభలో సాంఘిక విద్యావ్యవహర్త శ్రీ నూరంపూడి సర్వేశ్వరరావు ప్రసంగించారు.

ఆకివీడు ప్రాంతీయ యువజన మహాసభలూ, ఆటలపోటీలూ, వస్తుప్రదర్శనలుకూడా ఈనెల 5 నుంచి 7 దాకా ఏలూరుపాడు గ్రామంలో జరిగినవి. శ్రీ ముదానంతో ఫర్లాంగు మట్టిరోడ్డు నిర్మించారు.

ఆకివీడు అభివృద్ధికేంద్ర ప్రాంతీయ యువజన సంఘానికి శ్రీ ఆకెళ్ళ సూర్యనారాయణ సమావేశకర్తగా నియమితులైనారు. సహకారశాఖ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ వెంకటరామయ్య లిదితరులు ప్రసంగించారు.

ఆటలలో గెలుపొందినవారికి బహుమతులను శ్రీ మంతెన అప్పలరాజు పంచిపెట్టారు. (స్వ. వి.)

తణుకు పంచాయితీ

తణుకు, మార్చి 16: తణుకు 5 వ వార్డునుంచి శ్రీ పంతికొయిల చంద్రరావు పంచాయితీ సభ్యుడుగా ఎన్నికైనారు. స్వ. వి.

భీమవరం మంచినీటి సప్లయి పథకం

పురపాలకుల నిర్ణయం

భీమవరం, మార్చి 14: భీమవరం మంచినీటి సప్లయి పథకాన్ని మంజూరు చేయవలసిన అవసరాన్ని స్థానిక పరిపాలన, ఆరోగ్యశాఖల మంత్రులకూ అధికారులకూ, హైదరాబాదు వెళ్ళి వివరించే అధికారం అధ్యక్షునికి, కమీషనరుకూ పురపాలక సంఘం ఇచ్చింది. సమావేశానికి శ్రీ కె. నాగభూషణం అధ్యక్షత వహించారు. సోమగుండం రోడ్డుకు తారు వెయ్యడానికి రు. 15,600, జి. వి. కాలవ వంతెనకు రాతికట్టడం నిర్మాణానికి రు. 19,00., సుంకరవారి వీధికి తారు వెయ్యడానికి రు. 9,700 మంజూరు చేశారు. (స్వ. వి.)

బందరు ప్రాంత ఉపాధ్యాయుల స్థితి

జనవరి వేతనాలు ఇంకా అందలేదు

బందరు, మార్చి 16: బందరు తాలూకా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల జనవరి నెల వేతనాలు ఇంతవరకూ అందలేదట. వీలైనంత త్వరలో ఈ వేతనాలను ఇప్పిస్తామని గుంటూరు ప్రాంత విద్యాశాఖ డైరెక్టరు ఇటీవల చేసిన వాగ్దానం నెరవేరలేదు. ఉద్యోగులు చేసే వాగ్దానాలన్నీ శుష్కవాగ్దానాలేననీ, ప్రభుత్వ నిర్వహణలోకి మారే పాఠశాలల్లో పనిచెయ్యడానికి ఉపాధ్యాయులచేత ఒప్పించేందుకు ఇట్లా చేస్తున్నారనీ ఉపాధ్యాయులలో కొందరు భావిస్తున్నారు. (స్వ. వి.)

చింతలపూడి నిమ్న జాతుల సంఘం

చింతలపూడి, మార్చి 11: చింతలపూడి నిమ్నజాతుల సంఘ సమావేశం శ్రీ గద్దె విష్ణుమూర్తి అధ్యక్షతన జరిగింది. శ్రీ సంబూరి దూర్వాసమహర్షి ప్రసంగించారు. పట్టణ నిమ్నజాతుల సంఘానికి ఈ కింది కార్యవర్గం ఎన్నికయినారు: అధ్యక్షుడు—శ్రీ రావాడ వెంకయ్య, ఉపాధ్యక్షులు—శ్రీయుతులు బోడనాగభూషణ, సుమ్మర్తి దేవదానం గారలు. కార్యదర్శులు—శ్రీయుతులు తనగాల రాజట్టు, ములగిరి శ్రీరాములు గారలు. 25 మంది కార్యవర్గ సభ్యులు.

నిడుబ్రోలు చేనేత పారిశ్రామికుల వాడ

నిడుబ్రోలు, మార్చి 14: నిడుబ్రోలు చేనేత పారిశ్రామికుల కోసం సహకార పద్ధతిలో నిర్మిస్తున్న నివాస గృహాల వాడలో మొక్కలు నాటేందుకు రు 300 చేనేత పారిశ్రామికుల క్రయవిక్రయ సహకారసంఘానికి గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎమ్. ఎ. హాలీమ్ మంజూరు చేశారు. రు 1,69,200 ఖర్చుతో ఈ వాడలో 47 నివాస గృహాలను నిర్మిస్తున్నసంగతి పాఠకులకు తెలిసినదే. (స్వ. వి.)

నకిలీ సీళ్లు అట్టి పెట్టుకున్న నేరం

బాపట్ల జిల్లా మున్సిఫ్ మెజస్ట్రేట్ తీర్పు

బాపట్ల, మార్చి 10: వినోద ప్రకర్నల పన్ను వసూలు శాఖ ఉద్యోగికి సంబంధించిన నకిలీ సీలును దగ్గిరఉంచుకొన్నారని ఇంకొల్లు పోలీసులు తెచ్చిన అభియోగంలో నిందితులు శ్రీయుతులు చుండి రామమూర్తి, వాసుదేవరామ గారలను వదలిపెట్టవలసినదిగా బాపట్ల అదనపు జిల్లా మున్సిఫ్ మేజస్ట్రేట్ శ్రీ ఏ. ఆర్. నారాయణరెడ్డి ఇటీవల తీర్పు చెప్పారు నిందితుల తరఫున శ్రీయుతులు బి. ఎల్. నారాయణ, బి. ఎస్. మహమ్మద్ గారలూ, సేంబారోపకుల తరఫున శ్రీ ఎన్. జి. గుప్త వాదించారు. (స్వ. వి.)

వెన్నలో కత్తి కలిపిన నేరానికి 6 నెలల శిక్ష

బాపట్ల, మార్చి 10: వెన్నలో కత్తి కలిపి అమ్మిన నేరానికి గౌరవరపు కోటయ్యకు 6 నెలల కఠినశిక్ష, రు 100 జరిమానా, జరిమానా చెల్లించకపోతే ఇంకో మూడునెలల కఠినశిక్షను బాపట్ల అదనపు జిల్లా మున్సిఫ్ మేజస్ట్రేట్ శ్రీ ఏ. ఆర్. నారాయణరెడ్డి ఇటీవల విధించారు.

ఈ నేరారోపణ పత్రం చీరాల పురపాలక సంఘం కమీషనరు శ్రీ సయ్యద్ హుస్సేన్ దాఖలు చేశారు. నేరారోపకుల తరఫున ఇద్దరు సాక్షులను విచారించారు. చీరాల పురపాలక సంఘం తరఫున శ్రీయుతులు బి. ఎల్. నారాయణ, బి. ఎస్. మహమ్మద్ గారలూ, నిందితురాలి తరఫున శ్రీ ఎ. కృష్ణమూర్తి వాదించారు. (స్వ. వి.)

తణుకులో రెండుహత్యలు

తణుకు, మార్చి 16: శ్రీ మాజేటి పద్మనాభిస్వామి భార్య సత్యవతి (వయస్సు సుమారు 40 సంవత్సరాలు)నీ, పనిగుడు వంకట సర్వాంపునూ ఈనెల 13వ తేదీ రాత్రి ఎవరో హత్యచేశారు. ఇంట్లోని కోడలూ, అత్తగారిమీది నామాలు లా నా గా ఉన్నారు. పోలీసుల దర్యాప్తు జరుగుతోంది. (స్వ. వి.)

కడపజిల్లా ఆయుర్వేద సాంస్కృతిక మహాసభలు ఫిబ్రవరి 14, 15 తేదీలలో జరిగినవి. డా॥ అచంట లక్ష్మీపతి అధ్యక్షోపన్యాసం చేస్తున్నారు. వారి సరసన ఆంధ్రప్రభుత్వ దేశీయవైద్యశాఖ ప్రత్యేకాధికారి డా॥ ఎం. విశ్వేశ్వరశాస్త్రి ఆసీనులై ఉన్నారు.

ఇటీవల గోలేరులో విద్యుద్దీపాలకు, డివిజనల్ ఇంజనీర్ శ్రీ కె. నారాయణరావు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ శుళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ (శాసనసభ్యుడు) శ్రీ పెన్మత్స రామభద్రరాజు వేదికమీద ఆసీనులై ఉన్నారు.

శ్రీ శివశంకరస్వామివారి సింహాసనారోహణోత్సవము, శ్రీ సురభి నాటకకళాసంఘంవారి ఆధ్వర్యాన నిడుబ్రోలులో బుధవారంరాత్రి జరిగింది. నాట్యకళాభూషణ శ్రీ అవ్వేటి నాగేశ్వరరావుదంపతులు స్వామివారికి పాదపూజ గావించారు.

రాష్ట్ర పశువైద్యమండలి అవశ్యకత

ఆంధ్రప్రదేశ్ పశువైద్యమహాసభలో విజ్ఞప్తి: పట్టుభద్రుల జాబితా ప్రచురించాలని సూచన

గుంటూరు, మార్చి 16: రాష్ట్రీయ పశువైద్యమండలిని ఏర్పాటుచేసి యోగ్యతలింగల పశువైద్య పట్టభద్రుల జాబితాను ప్రారంభించవలసినదిగా ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ పశువైద్యుల ప్రథమ మహాసభ విజ్ఞప్తి చేసింది. దాదాపు 70 మంది ప్రతినిధులు సభకు వచ్చారు. డిప్యూటీ డైరెక్టరు శ్రీ పీరాజీ అధ్యక్షత వహించారు.

సభికులకు సంఘ కార్యదర్శి శ్రీ కె. వి. సుబ్బారావు స్వాగతం చెప్పారు. సమావేశకర్త శ్రీ ఎ. ఎస్. కృష్ణమూర్తి నివేదిక చదివారు.

రాష్ట్రంలో పశువైద్యశాఖ కృషియావద్భారతంలో ప్రశంసలందుకొన్నదని సభాధ్యక్షుడు అన్నారు. ఆంధ్రలో రైతులు ఉత్సాహవంతులు కనుక వారికి శాస్త్రవిషయాలను పశువైద్యశాఖ ఉద్యోగులు బాగా అర్థమయ్యేట్టు చెప్పడం అవసరమన్నారు. పొగాకు పండించడం ఎక్కువై తగినంత మేతదొరికే అవకాశం లేకపోవడమే ఒంగోలు జాతి పశువులు క్షీణించడానికి కారణమన్నారు. వెంగుర్లా రులో ఇటీవల జరిగిన అఖిల భారత పశుప్రదర్శనంలో ఆంధ్ర రైతుపెంచిన "ముఱ్ఱగొడ్డుకు" బహుమతి వచ్చినందుకు సంతోషం ప్రకటించి, ఈ జాతిపశువులకు పుట్టిల్లయిన పంజాబ్‌కే వీటిని ఆంధ్రరైతులు ఎగుమతిచేసే రోజులు త్వరలోవస్తవని ఆశించారు. "శాస్త్రి వెటర్నరీ కౌన్సిల్‌ను" నెలకొల్పాలని సూచించారు.

పశువైద్యశాఖ ఇంతవరకూ పరిఅయిన కృషిచేశారని అనడం సాహసమే అవుతుందని ఆంధ్రపశుసంరక్షణ సంఘ కార్యదర్శి శ్రీ వెంకటరత్నం అన్నారు. శాస్త్రీయదృష్టి పెంపొందాలంటూ, పశుసంపదమీదనే దేశం అభ్యున్నతి అధారపడి ఉంటుందని చెప్పారు. ఆంధ్రలో మరొక పశువైద్యకళాశాలను ఏర్పాటు చేయడం చాలా అవసరమన్నారు. ఇతర విభాగాల వచ్చే ఆదాయాలకై తోపరిమితి అనేది ఉండవచ్చేమోగానీ, పశుసంపదమీద వచ్చే ఆదాయానికిమాత్రం పరిమితి ఉండదన్నారు. భూమిమీద వచ్చే ఆదాయంకంటే పశువులమీద వచ్చే ఆదాయం దేశాభ్యున్నతికి ముఖ్యమన్నారు. ఒంగోలు ఎడ్లను ఇతర దేశాలలో చాలా ఎక్కువ డబ్బుకు కొంటున్నారు. మనం మాత్రం వాటిని గురించి శ్రద్ధవహించకపోవడం విచారపడవలసిన సంగతి. ఆంధ్రలో పొలాలపై ఫ్యాక్టరీ నెలకొల్పనున్నందుకు సంతోషం ప్రకటించి అట్లాగే మాంసంవల్లా, కోడిగుడ్లవల్లా, చేపలవల్లా వచ్చే ఆదాయాన్ని కూడా ఎక్కువ చేసుకోవాలన్నారు.

కాంగ్రెసు తొందర పడడంలేదు

సభను ప్రారంభిస్తూ, కాంగ్రెసు ప్రభుత్వం తొందర పడుతోందనే అభిప్రాయం సరయినది కాదని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి వివరించారు. పశుసంపదభివృద్ధి విషయంలో రాష్ట్రంలో కొంత కృషి జరిగినా, నిజంగా తాము చెయ్యాలని అనుకొన్నంత పని చెయ్యలేక పోయినామన్నారు. ప్రభుత్వాలనేని అనేక పరిణామాలకు లోనవుతున్నవికానీ, పశువులూ, రైతులూ తమ తమ పనులు జరిగిస్తూనే ఉన్నవనీ, ఎవరు సమ్మెచేసినా అంత ప్రమాదం లేదు కానీ, రైతులు సమ్మెచేస్తేమాత్రం సృష్టి ఆగిపోతుందనీ మంత్రిచెప్పారు. రైతులకు సంబంధించిన సమస్యలకు అత్యధిక ప్రాముఖ్యం ఇవ్వడం అవసరమన్నారు. రైతుల సమస్యల సందర్భంలో ఆంధ్రప్రభుత్వం తొందర పడుతోందనే అభిప్రాయం సరయినది కాదన్నారు. ముందు వెనుకలు బాగా ఆలోచించి, అభివృద్ధికి దోహదమిస్తపని గట్టిసమ్మకం కలిగిన ఏర్పాట్లే చేయిస్తున్నామన్నారు.

ప్రభుత్వోద్యోగుల వేతనాల వ్యవహారం పూర్తి అయిందని అనుకోరాదనీ సమయం వచ్చినప్పుడు ప్రభుత్వం పునరాలోచిస్తుందనీ, రైతులఆదాయం మీద ప్రభుత్వ ఆదాయం, ప్రభుత్వ ఆదాయంమీద ఉద్యోగుల వేతనాలూ ఆధారపడి ఉంటవని మంత్రి శ్రీతిమ్మారెడ్డి వివరించారు. ప్రభుత్వ శ్రేయస్సునూ, ఉద్యోగుల శ్రేయస్సునూ ముఖ్యమైన రైతుల శ్రేయస్సునూ, పశుసంపదభివృద్ధి! అధికప్రాముఖ్యం ఇవ్వవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఇతర శాఖల ప్రభుత్వం రు 1100 కు కొన్న ఒంగోలు పశువులకు విదేశాలలో రు 10,000 అమ్మకమైన సంగతిని చెప్పి, ఆ పశువును అమ్మిన రైతుకు ఇంకా కొంతడబ్బు ఇచ్చే సంగతి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మంత్రి చెప్పారు. "పశుసంపద ప్రభుత్వం శ్రద్ధవహిస్తోందనే నమ్మకం" రైతులకు కలిగించ వలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఒంగోలు జాతిపశువుల విషయమై శ్రద్ధ వహించవలసినదిగా మంత్రి కోరారు.

ఇతర శాఖలలో పెద్ద ఉద్యోగాలు నియామకం సందర్భంలో అనుసరించే పద్ధతులనే పశువైద్య శాఖలో కూడా అనుసరించ వలసినదిగా ప్రభుత్వానికి ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంలోనూ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలలోనూ ఉద్యోగాలలోనూ పశు వైద్యశాఖ ఉద్యోగులు పెట్టుకునే దరఖాస్తులను ఉదారంగా వాటికి సంబంధించిన అధికారులకు పంపించవలసినదిగా మరొక తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సంస్థల కచేరీలకు వెళ్ళి పండుకు ఈ శాఖ ఉద్యోగులకు ఇచ్చే అలవెన్సులు రు 10 కు పెంచవలసినదిగా కోరారు.

ఈ కింది కార్యవర్గం ఎన్నికైనారు: అధ్యక్షుడు—శ్రీ పి. పాండురంగారావు. ఉపాధ్యక్షుడు—శ్రీ సీ. హెచ్. గురునాథరావు. కార్యదర్శి—శ్రీ ఎ. ఎస్. కృష్ణమూర్తి. సహాయ కార్యదర్శి—శ్రీ పి. వెంకటేశ్వరరావు. కోశాధికారి—శ్రీ వి. సూర్యనారాయణ. అన్ని జిల్లాలనుంచీ కార్యవర్గంలోకి ప్రతినిధులను తీసుకున్నారు. (స్వ. వి.)

ది భారత లక్ష్మీ బ్యాంకు లిమిటెడ్

(స్థాపితము: 1929 — పండ్యాల్లు 1946)

రిజిష్టర్డు ఆఫీసు: మచిలీపట్టణం - సెంట్రల్

పి. వి. రాఘవరెడ్డి M. I. ధనేత

డైరెక్టర్ల బోర్డు అధ్యక్షులు

ఫిక్సెడు డిపాజిట్లు

సంగతి నుంచి రు. 8-75 నుంచి రు. 4-50 వరకు అంగీకరింపబడుతున్నవి.

కరెంటు, సేవింగ్సు అకౌంట్లు ఓపెన్చే

మూడు సంవత్సరముల క్యాష్ సర్టిఫికేట్లు

రు. 88% చొ॥ న అంగీకరింపబడుతున్నవి. సిద్ధబడిన శాస్త్రము, ఆకరాలు, బంగారువస్తువులు మొదలగు వాటిపై అప్పులు ఈయబడును.

వివరములకు మా కార్యాలయములందు విచారింప ప్రార్థన.

సి. యన్. సీతారాం B. A.

Secretary.

అనాసిన్

తలనొప్పులు, జలుబులు, జ్వరం, వొళ్లు నొప్పుల నుండి

శీఘ్ర విముక్తిని గలిగించును

ఎందుచేతననగా దానిలో

నాలుగు మందులున్నవి

Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

పొగాకు ఉత్పత్తి దారుల సమస్యలు

మంత్రి సమక్షంలో సమాలోచనం

గుంటూరు, మార్చి 16: పొగాకు ఉత్పత్తిదారులకు యీయేడు కలుగుతున్న కష్టనష్టాలను సాకల్యంగా చర్చించేందుకు వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి సమక్షంలో నిన్న ఒక సమావేశం జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రముఖ రైతులూ, ఐ. ఎల్. టి. డి. సంస్థ ప్రతినిధి శ్రీ పేల్ట్, ప్రముఖ వ్యాపారస్థులు శ్రీయుతులు దేశిరాజు రామారావు, కొనగళ్ళ సత్యనారాయణ జిల్లా కలెక్టరు శ్రీ హాలీమ్ మొదలైనవారు సమావేశానికి వచ్చారు.

అకాలంలో వానల కారణంగా యీయేడు రైతులు విపరీతమైన నష్టానికి గురైనారని సమావేశం ఉద్దేశాలను వివరిస్తూ శ్రీ ఆర్. వీరారెడ్డి చెప్పారు. జిల్లాలో పండే పొగాకులో మూడవవంతు సరుకునుకొనే ఇ. ఎల్. టి. డి. సంస్థ కొనుగోలు విధానంలో కూడా కొంత మార్పు వచ్చిందన్నారు.

మధ్యరకం పొగాకు రైతులవద్ద చాలా మిగిలిపోయింది. ఐ.ఎల్.టి.డి సంస్థ కొనడంలేదు. రైతులు సరయిన ధరరాబట్టుతో లేకపోతున్నారు. ఇదే పరిస్థితిలో రైతులనిస్తు నెల్లించవలసి వచ్చింది కనుక నిస్తుమిపోయింపు సౌకర్యం ఇవ్వవలసి అవసరమని శ్రీ నారాయణస్వామి చెప్పారు.

పల్లపు ప్రాంతాలలోని పొగాకు పనికిరాదని ఐ. ఎల్. టి. డి సంస్థతో నేస్తుత్నది. గానీ, అదేసరుకును వ్యాపారస్థులయిన రైతులవద్ద తక్కువ ధరకు ఆశిస్తే కొంటున్నది. పల్లపు ప్రాంతాలలో పొగాకుపండించవద్దని రైతులలో ప్రబోధమైనా చెయ్యాలి లేదా, సరుకు పనికివచ్చే రీతువద్దనే కొనాలని శ్రీ సంజీవయ్య అన్నారు.

ఈ సమస్యలపై కేంద్ర ఎక్సయిజు శాఖ ఉద్యోగిగారూ, ఐ.ఎల్.టి. సంస్థ ప్రతినిధి శ్రీ పేల్ట్‌తోనూ వ్యవసాయ మంత్రి సమాలోచనలు జరిపారు.

పొగాకును రైతులు సరిగ్గా గ్రేడు చేసి, ఒకరకం సరుకును ఇంకోరకం సరుకుతో కలపకుండా జేరుకట్టడమే ఈ సమస్య లన్నింటికీ పరిష్కారం మార్గమని శ్రీ పేల్ట్ చెప్పారు.

చుండూరులో పశు పదర్శన

తెనాలి, మార్చి 9: తెనాలి తాలూకా చుండూరు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంలో బాలకోటేశ్వరస్వామి పశు ప్రదర్శనకు శాసనసభ్యుడు శ్రీ ఆలపాటి వెంకటరామయ్య ఈనెల 7 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు గాదె నాగభూషణరెడ్డి వెల్నాటి వెంకటరామయ్య, కాపూరు ఆంజనేయులు, పుయ్యూరు వీరారెడ్డి తదితరులు స్వాగతం చెప్పారు. దేశ ఆర్థికాభ్యున్నతికి పశుసంపదాభివృద్ధి అత్యావశ్యకమని శ్రీ వెంకటరామయ్య వివరించారు. పశు ప్రదర్శన నిర్వహణసంఘం ఆధ్వర్యాన విందు జరిగింది. (స్వ. వి.)

మీకున్నూ—

సినీమా తారకున్నట్టి పట్టువంటి చర్మసౌందర్యము కలుగును

పట్టువంటి చర్మసౌందర్యమును నిలుపుకొనుటకు..."నేను ఎల్లప్పుడూ శుద్ధమైన, తెల్లని లక్స్ టాయ్‌లెట్ సబ్బును వాడుచున్నాను." అన సొగసైన ఇ. వి. పరోజ చెప్పుచున్నది. పరిమళమైన లక్స్ టాయ్‌లెట్ సబ్బు యొక్క మెత్తని నురగ చర్మసౌందర్యమునకు ఎంతో మంచిది. దానిపై మీదు కూడా ఎందుకు వాడగూడదు!

శుద్ధమైన, తెల్లని

లక్స్ టాయ్‌లెట్ సబ్బు

సినీమా తారంవ సౌందర్యమునిచ్చే సబ్బు

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి తయారీ

LTS. 600-X72 TL

గంటల పంచాంగం

విలంబనామ సం॥ ఫాల్గున శు॥ నవమి 1959 శు॥ మార్చి 19 గురు వారం
శు॥ నవమి 10-29 పుణర్వసు తా॥ తి॥ పర్జ్యం 18-8 ల 19-48 వ.
శు॥ దశమి మార్చి 20 శుక్రవారం శు॥ దశమి 10-44 పుణర్వసు 6-39 వర్జ్యం 14-44 ల 16-21 వ.

ఆంధ్రపత్రిక
ఒక్క లేఖతో సమస్యలెన్నిటి నో పరిష్కరించు తన సమస్యలన్నీ తీర్చి మీ కొరకు పని చేయుచుండి నమస్కారములు తరతరాలుగా ప్రజల మదిలో నిలిచిన పత్రిక (మహాభారతము)
విలంబనామ సం॥ ఫాల్గున శు॥ నవమి
గురు వారం

నాసర్, కాశీం

ఉత్తర ఇరాక్‌లో సైనిక విప్లవం సమసిపోయిన ఉత్తర క్షణంనుంచే ఇరాక్ ప్రధాని కాశీంకూ, అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌కూ మధ్యఅతి తీవ్ర ధోరణిలో వాగ్యుద్ధం ప్రారంభం కావడం ఆశ్చర్యకరమైన విషయం. ఆకస్మికంగా ప్రారంభమైన సైనిక ఏర్పాటు ప్రత్యక్ష, పరోక్ష కారణాలు ఏవైనప్పటికీ మధ్యప్రాచ్యంలో ఇరుగుపొరుగున మైత్రీభావంతో మెలగవలసిన రెండు అరబ్ రాజ్యాల అధినేతలు ఈ విధంగా పరస్పర స్థితుల నిందారోపణలకు దిగడం ప్రపంచదృష్టిని ఆకర్షిస్తున్నది. అరబ్ జాతి సమైక్యతకు ఇరాక్ ప్రధాని శ్రీ కాశీం విద్రోహి అని శ్రీ నాసర్ ఆరోపిస్తే, అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు కుట్రదారుడని శ్రీ కాశీం ప్రత్యారోపణ చేస్తున్నారు. అరబ్ దేశాలలో యే వాదం మీద ఆధారపడి కమ్యూనిస్టులు ధ్వజమెత్తుతూ, వారిని శ్రీ కాశీం బలపరుస్తున్నారని అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు వాదిస్తుంటే, సిరియాలోని కొండజాతివారిని రెచ్చగొట్టి తమ సరిహద్దుల అతిక్రమణకు నాసర్ కుట్రపన్నుతున్నారని, ఇరాక్ ప్రభుత్వం ప్రతివాదన సాగిస్తున్నది. ఆరోపణల ప్రత్యారోపణలలో నిజమెంతో తేలికతో చెప్పడం కష్టమే అయినా, ఒక విషయం మాత్రం స్పష్టం; ఈ తీవ్రవాగ్యుద్ధం కొనసాగితే ఈ రెండు అరబ్ రాజ్యాల విదేశాంగ విధానాలు పరిమితమై వుంటే అంతగా సంఘటించవలసిన పని వుండదు. అదేగాని, పరిస్థితి ఆవిధంగా లేదు. ఇరాక్ ప్రభుత్వం కమ్యూనిస్టుల చేతిలో కీలుబొమ్మగా వ్యవహరిస్తున్నదనీ, పరమక్రైస్తవ్యంగా ప్రవర్తిస్తున్నదనీ శ్రీ నాసర్ ప్రకటించేసరికి సోవియెట్ ప్రధాని కృశ్చేవ్‌కూడా ఈ వాగ్యుద్ధంలో ప్రవేశించడం జరిగింది. మతావేశం రెచ్చగొట్టవద్దని అరబ్ రిపబ్లిక్ నాయకుని హెచ్చరించడమేగాక, ఇరాక్‌ను ఆక్రమించుకోవాలని రిపబ్లిక్ చూస్తున్నదని కూడా బాహాటంగా ఆరోపించారు.

మున్ముందు పశ్చిమాసియాలో ఏర్పడగల ముప్పుకు శ్రీ కృశ్చేవ్ ప్రకటనను ఒక సూచనగానే అక్కడి నాయకులు భావించవలసి వుంటుంది.

సోవియెట్ రష్యాతో ఇటీవలివరకూలో అరబ్ రిపబ్లిక్ స్నేహసంబంధాలనే పాటిస్తూ వచ్చింది. అస్వాన్ ప్రాజెక్టు నిర్మాణానికి ఇస్తానన్న ఆర్థికసహాయంకూడా స్వీకరించింది; అంతర్జాతీయ రాజకీయాలలో సంపూర్ణ తాటస్థ్యభావాన్నే అనుసరిస్తూ వచ్చిన శ్రీ నాసర్ భృకుటిముడిలో ఇప్పుడు ఈ వాగ్యుద్ధంవల్ల పెద్ద మార్పే వచ్చిందని చెప్పాలి. సూయజ్ వ్యవహారంపై బ్రిటన్‌తో ఇటీవల చేసుకున్న ఆర్థిక ఒప్పందానికీ శ్రీ నాసర్ వైఖరిలో వచ్చిన ఈమార్పుకూ ఎంతవరకు సంబంధం వున్నదో చెప్పలేము.

అరబ్ జాతి సమైక్యతా స్థాపనకు కృషి చేయదలచిన శ్రీ నాసర్ ఇరాక్‌తో తెచ్చిపెట్టుకున్న ఈ కజ్జంవల్ల తన ఆశయానికి తానే ప్రతిబంధకాలు సృష్టించుకున్నారేమో ననిపిస్తుంది. జాతి ఐక్యత అన్నది ప్రజల హృదయైక్యతద్వారా మాత్రమే సిద్ధిస్తుంది కాని, బలప్రయోగ మార్గాలవల్ల ఎన్నటికీ సిద్ధించదు; ఒకవేళ సిద్ధించినా అది అట్టేకాలనిలవదనే సంగతి మరచిపోకూడదు. ప్రధాని నెహ్రూ మొన్న విదేశీ వ్యవహారాలపై చర్చకు సమాధానమిస్తూ చెప్పినట్లు అరబ్ రిపబ్లిక్ ఇరాక్‌ల మధ్య క్షుద్ర కలహం చెలరేగడం అతి విచారకరమైన విషయం.

చిలికిచిలికి చివరకుగాలివాన అయిందన్నట్లు చినచిన్నవిగా ప్రారంభమయ్యే క్షుద్రకలహాలే పెద్దరగడలుగా పరిణమించే ప్రమాదం వున్నది కాబట్టి, అరబ్ నాయకు లిద్దరూ తమ వాగ్యుద్ధాన్నీ, వైషమ్యాలనూ ఎంత త్వరగా కట్టిపెడితే మధ్యప్రాచ్యానికేగాక, ప్రపంచమంతటికీ కూడా అంత మేలు.

తెలంగాణాలో సమిష్టి క్షేత్రాలు

శాసనసభలో సహకార మంత్రి వివరణ

హైదరాబాదు, మార్చి 17: తెలంగాణా ప్రాంతంలో 453 సభ్యులు గల తొమ్మిది సహకార సమిష్టి సేద్య సంఘాలు 1800 యకరాలు సాగుచేస్తున్నాయని సహకార మంత్రి శ్రీ మెహిదీ నవాజ్ ఇవ్వాళ శాసనసభలో చెప్పారు.

దీనికితోడు 6 సహకార జాయింటు వ్యవసాయ సంఘాలు 24 సహకార కౌలుదార్ల సంఘాలు వున్నట్లు మంత్రి తెలియజేశారు.

అంతర్వివాహాలపై నిషేధం

హైదరాబాదు మార్చి 18: అంతర్వివాహాలపై నిషేధం లేదని అంతరంగికశాఖ మంత్రి శ్రీ బసవాపాన య్యకు చెప్పారు.

అయితే గత నవంబరు చివరి వారంలో అందోల్ తాలూకా శంకరంపేటలో ఒక హిందూవరుడిని అతని భార్యను అరెస్టుచేసిన మాట వాస్తవమే నని ఆ విషయమై దర్యాప్తు సాగుతోందనీ తెలిపారు.

ఆంధ్ర ప్రాంతంలో వ్యభిచార నిరోధక చట్టంక్రింద 1956-57 లో 949 నేరాలు 1957-59 లో 1638 నేరాలు తెలిశాయని అంతరంగికశాఖ మంత్రి శ్రీ బి. వి. శివయ్యకు చెప్పారు.

ఈ నేరాలకు సంబంధించి 1956-57 లో 938, 1957-58 లో 1588 గురు స్త్రీలు వున్నారనికూడ తెలియజేశారు. ఈ నేరాలు పట్టుకొనటంలో గౌరవ కార్యకర్తల సహకారం ఎంతవరకు వుందీ తమకు తెలియదని శ్రీ మతి అమ్మన్నరాజా ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

భైరవానితిప్పలో చేపల మడుగు

వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి 1959-60 లో భైరవానితిప్పవద్ద చేపల మడుగును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు శ్రీ యన్. సి. శేషాద్రికి చెప్పారు.

శ్రీ యం. నాగిరెడ్డి ప్రశ్నకు సమాధానం ఇస్తూ వ్యవసాయపట్టభద్రులైన ప్రభుత్వ ఉద్యోగులు రెండవ భాషలో పరీక్ష కావలసిన అవసరంలేదని వ్యవసాయమంత్రి తెలియచేశారు.

మద్రాసు రాష్ట్రంలో నెహ్రూ పర్యటన

మద్రాసు, మార్చి 18: ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఏప్రిల్ 14 న మద్రాసు వచ్చి 17 తేదీ వరకు జిల్లాల్లో పర్యటిస్తారు.

మద్రాసులో సముద్రతీరంలో అడయార, ఎల్లిస్ రోడ్ కలిసే చోట గాంధీజీ విగ్రహమును ఆవిష్కరిస్తారు. బకింగంహామ్ భవనాలలో ఉపన్యసిస్తారు.

15 తేదీ శ్రీ నెహ్రూ మధురలో గాంధీ స్మారక సంస్థను ప్రారంభిస్తారు.

64 నుంచి నాగార్జున సాగర్‌నీరు సప్లయి

(1 వ పేజీ తరువాలు)

దికను కేంద్ర జలవిద్యుత్ సంఘంవారికి పంపుతున్నాము.

ఆంధ్రప్రదేశ్‌లో పనులు చాలా ఉన్నాయి. వాటిని పెంపొందించే అవకాశాలు గూడ బ్రహ్మాండంగా ఉన్నాయి. ఆహారోత్పత్తిని మన రాష్ట్రంలో ఎంతగానైనా పెంచవచ్చు. ప్రస్తుతం గోదావరి, కృష్ణా, పెన్నారు, మంజీర నదులమీద యిప్పటికే పెద్ద పెద్ద ఆనకట్టలు ఉన్నాయి. అయినా అనంతంగా ఉన్న జలధారాలను పెంపొందించి దేశంలో నదీమాతృకలను అభివృద్ధిపరచవలసిన అగత్యం ఎంతైనా ఉంది. అందువల్లనే ఒకటిరెండు ప్రణాళికలలో పెద్ద ప్రాజెక్టులు, మధ్యరకం ప్రాజెక్టులు, చిన్నరకం ప్రాజెక్టులు, చేర్చికొంత పనులు సాగించాము. అయినా యింకా రాష్ట్రంలో జలధారాల కొరత, కొరతగానే ఉంది. రాయలసీమలో తుంగభద్ర ఎగువకాలువ గోదావరిపై పోచంపాడు ప్రాజెక్టు, శ్రీకాకుళంజిల్లాలో వంశధార ప్రాజెక్టు నిర్మాణం అయితే నదీమాతృకలు రాష్ట్రంలో ఇంకాబాగా అభివృద్ధి చెందుతవి. సిద్ధేశ్వరం, శ్రీశైలం, పులిచింతల, సోమశిల, ఇప్పూరు, పోలవరం ఇచ్చంపల్లి మొదలైన ప్రాజెక్టులను నిర్మించినప్పుడు పూర్తి చేసినప్పుడు రాష్ట్రానికి నీటివనరు ఇంకా ఎక్కువగా చేకూరుతవి. విద్యుచ్ఛక్తి గూడా బాగా ఉత్పత్తి అవుతుంది. నాగార్జున సాగరందగ్గర యీ పనులు ఇప్పుడు బాగా సాగుతున్నవి. ఈ అన్ని కారణాలవల్ల మూడవ ప్రణాళికలోగూడా ఇటువంటి ప్రాజెక్టులకే అధిక ప్రాధాన్యం ఉంటుందని అనుకొంటున్నాము.

రెండో ప్రణాళిక పని ప్రారంభమైనప్పుడు ఆంధ్రప్రాంతంలో 48 లక్షల 48 వేల యకరాలు, తెలంగాణా ప్రాంతంలో 17 లక్షల 23 వేల ఎకరాలు నదీమాతృకలు సాగులో ఉన్నవి. 1956-57, 1957-58 లో ఈ సాగుబడి నేలలు ఆంధ్రలో మరో 2 లక్షల 97 వేల ఎకరాలు, తెలంగాణాలో 74 వేల ఎకరాలకు పెరిగాయి. ఈ జలధారాల అభివృద్ధి త్వరితగతిని సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వంత ఖర్చుల మీద బోదెలు మొదలైనవి చాలా తవ్వించింది.

1959-60 లో నీటివనరులు సమకూర్చే నిమిత్తం, రాష్ట్రం మొత్తం మీద 42 కోట్ల 3 లక్షల రూపాయలు ఖర్చు పెట్టాలను కొంటున్నాము. అందులో నీటిపారుదల విభాగం కింద 607 లక్షల 69 వేల రూపాయలు ప్రత్యేకం ఖర్చు చేస్తాము. ఈ మొత్తంలో 29 లక్షల 14 వేలు పెద్ద పనులకు 212 లక్షల 55 వేలు మధ్య రకం పనులకు 100 లక్షలు చిల్లరపనులకు వినియోగించ దలచుకొన్నాము.

ఉక్కు మొదలైన సరుకులు తగినంతగా దొరక్కపోతున్నందువల్ల కృష్ణాబరాజు తలుపుల నిర్మాణం పని నిలిచిపోయింది. కొన్ని ఇతర మధ్యరకం ప్రాజెక్టులలో పనినూడా ఇందువల్లనే ఆగిపోయింది. ఈవిషయమై రాష్ట్ర ప్రభుత్వం భారత ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపింది. వారు 867 టన్నులఉక్కును మనకు కేటాయించారు. ఇంకో 506 టన్నుల ఉక్కుగూడ త్వరలోనే లభిస్తుంది. కృష్ణాబరాజ్‌కు 70 తలుపులు పెట్టవలసి వుంది. ఇందులో 50 తలుపులు అప్పుడే తయారైనవి. వాటిని బిగించటం గూడా జరుగుతున్నది. మిగిలిన తలుపుల పని ఈ సంవత్సరం ఆఖరులోగా పూర్తి అవుతుందని అనుకొంటున్నాము.

కృష్ణాబరాజ్ క్రింద సాగుతున్న జల సంభృత పథకాలను అనుసరించి మరొక 10 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వచ్చింది. భైరవానితిప్ప ప్రాజెక్టుపని చాలా భాగం పూర్తి అయింది. అప్పుడే వ్యవసాయానికి నీరు గూడా వదిలిపెట్టాము. 1960 జూన్ నాటికి యీ ప్రాజెక్టుగూడా పూర్తి అవుతుంది.

తుంగభద్ర ఎగువకాలువ పూర్తి ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తోంది. ఈ కార్యక్రమాన్ని రెండు దశలలో సాగించాలని వారు అంటున్నారు. ఇందులో మొదటిదశ నిర్మాణం పూర్తిఅయ్యేటప్పటికి 18 కోట్లు దాకా ఖర్చుఅవుతుంది. కేంద్రంవారు యీ విషయంగూడా ఆలోచిస్తున్నారు. ఈకాలువకు సంబంధించి యీపని పూర్తిఅయితే మైనూర్‌లో 68 వేల ఎకరాలు ఆంధ్రలో 118 వేల ఎకరాలు ఆయకట్టు ఏర్పడుతుంది. ఈ ఎగువకాలువ తాలూకుమధ్య పెన్నారు రెన్యులేటరు పని యిప్పుడు ప్రారంభమైంది. 1959-60 లో యీపనికింద 56 లక్షల 27 వేలు ఖర్చు అవుతుంది. వంశధారా ప్రాజెక్టు విషయంలో గుడారి వద్ద స్థల పరిశీలన జరిగింది. దానిని గురించిన నివేదికను కేంద్రం యిప్పుడు పరిశీలిస్తున్నది.

నాగార్జునసాగరం ప్రాజెక్టు

మొదట్లో నాగార్జునసాగరం ప్రాజెక్టు నిర్మాణానికి 56 కోట్ల 57 లక్షల ఖర్చు అంచనాలు వేశాము. అయితే ఉక్కు, సిమెంటు మొదలైన సరుకుల ధరలు పెరగటంవల్ల యీ ఖర్చులు మరో 6 కోట్ల 17 లక్షలు పెరిగాయి. రెండవ ప్రణాళికలో యీ ప్రాజెక్టు పనులకు 32 కోట్ల 30 లక్షల రూపాయలు కేటాయించారు. ఇందులో యిప్పటికి 18 కోట్ల రూపాయల పని జరిగింది.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పనులు బ్రహ్మాండంగా సాగుతున్నాయి. దీనిని నిర్వహించటానికి తగినంత సిబ్బందిని ఏర్పాటు చేశాము. డాములు, కుడికాలువ, ఎడమకాలువ పనులు బాగా జరుగుతున్నాయి. డాము మీదగానీ, కాలువలమీదగానీ రోజుకు 25-30 వేల మంది కూలీలు పని చేస్తున్నారు.

రాజోలిబండ మళ్లింపు పథకంమీద 1958-59 లో 41 లక్షలు, 59-60 లో 93 లక్షలు, ఖర్చు పెట్టటానికి ఆలోచిస్తున్నాము.

మొన్న జూన్‌నుంచి రాజోలిబండ కాలువ ఎగువ ప్రదేశాల్లో నీళ్ళను గూడా వదిలిపెట్టాము. కాలువ దిగువ భాగంలో పని జోరుగా జరుగుతున్నది. 1959 జూన్ నాటికి దిగువనుగూడా నీరు వదిలిపెట్టాలనుకొంటున్నాము. ఈ ప్రాజెక్టు తాలూకు జరుగవలసిన పని యింకా కొంత మిగిలి ఉంది. మైనూర్ ప్రభుత్వం యీ పనిని పూర్తి చేయుతేనన్న కారణంచేత రాష్ట్ర ప్రభుత్వమే ఆ పనినిగూడా పూర్తి చేస్తున్నది. రేపు జూన్ నాటికి యీ పని గూడా పూర్తి అవుతుందని అనుకొంటున్నాము.

కడెం ప్రాజెక్టు

కడెం ప్రాజెక్టు ఎట్లా వరదలకు కొట్టుకొనిపోయిందో సభ్యులకు చెప్పనవసరంలేదు. అది అట్లా అయిన కారణాలనుగురించి విచారించటానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక సంఘాన్ని వేసి ఆ ప్రాజెక్టు పునర్నిర్మాణాలు ఎట్లా సాగాలో సిఫార్సు చేయవలసిందిగా కోరింది. ఈ సంగతి గూడా సభ్యులకు తెలుసు. ఈ సంఘం సిఫార్సులను అనుసరించి కడెం డాము పునర్నిర్మాణానికి గాను 160 లక్షల రూపాయలు మంజూరు చేయబోతున్నాము.

ఆంధ్రలోని కరువు ప్రాంతాలలో శాశ్వత అభివృద్ధి కార్యక్రమం క్రింద కేంద్ర సహాయంతో మొదటి

వివిధ రకాల ప్రాజెక్టులకు ఖర్చు

1959-60 సంవత్సరపు ప్రణాళికలో మొత్తం రాష్ట్ర ప్రణాళికకు కేటాయించిన 42 కోట్ల 3 లక్షలను, నీటి వనరులకు 607 లక్షల 69 వేలు లభిస్తుంది. ఇందులో పెద్ద ప్రాజెక్టులకు 29 లక్షల 14 వేలు, మధ్యరకం ప్రాజెక్టులకు 212 లక్షల 55 వేలు, చిన్నరకం పనులకు 10 లక్షలు ఖర్చు అవుతుంది.

ప్రణాళికలో ప్రారంభించిన 17 మధ్యరకం ప్రాజెక్టుల్లో నక్కలగండి, పాలేరు, ఉప్పేరు దిగువ ఆనకట్ట, విద్యానారాయణస్వామి చెరువు, బండకట్టు మరమ్మతులు, గంభీరగడ్డ రిజర్వాయరు సిద్దలగండి ప్రాజెక్టు మొత్తం 7 ప్రాజెక్టులు పూర్తి అయినవి.

తెలంగాణాలో కోయిల్‌సాగర్, భీమన్‌పల్లి ప్రాజెక్టు పూర్తి అయినవి. వీటికింద సాగుగూడా ప్రారంభమైంది. సరళాసాగర్ ప్రాజెక్టు పని చురుకుగా సాగుతున్నది. రేపు జూన్‌లో దీని కిందగూడా సాగు ప్రారంభం అవుతుంది. మూసీ ప్రాజెక్టు పనిగూడా చురుగ్గా సాగుతున్నది. 1959-60 రాబోతరుణం వచ్చేసరికి 20 వేల ఎకరాలకు కావలసిన నీరు సప్లయి చేయగలమని అనుకొంటున్నాము.

మొన్న వర్షాకాలంలో వర్షాలుబాగా పడి మూసీనదిలో వరదలు ఎక్కువ నందువల్ల దీనిమీద కడుతున్న ప్రాజెక్టు స్వరూపాన్ని కొంత మార్చవలసి వచ్చింది. ఈ మార్పులవల్ల 215 లక్షల రూపాయలు ఖర్చులు పెరుగుతున్నవి. అయితే నీటివనరుల సౌకర్యాలు గూడా అట్లాగే పెరుగుతవి. ఈ మార్పులవల్ల పని కొంచెం మందగించింది. ఏమైనా 1960 జూన్ నాటికి యీ ప్రాజెక్టు పని పూర్తిఅవుతుందని అనుకొంటున్నాము.

1958-59 లో చిన్ననీటి వనరుల క్రింద 84 లక్షల రూపాయలు కేటాయించి ఉన్నాము. ఈ పనులు బాగా సాగుతున్నాయి. ఈ సంవత్సరంలో యీ చిన్ననీటి వనరుల కార్యక్రమానికి 117 లక్షల 34 వేల కేటాయించాము. ఈ ప్రణాళికలో మొదటి రెండు సంవత్సరాల్లోనూ యీ పనులకు గాను అయిన ఖర్చులకు యీ మొత్తం ఒకటిన్నర రెట్లుగా ఉంది. 1959-60 లో యీకకరం పనులకు 100 లక్షలు కేటాయిస్తున్నాము. ఇందులో 50 లక్షలు ఆంధ్ర ప్రాంతంలోను 50 లక్షలు తెలంగాణా ప్రాంతంలోను ఖర్చుఅవుతవి. కేంద్రప్రభుత్వం సహాయం గూడా యీ విషయంలో మాకు లభిస్తుందని ఆశిస్తున్నాము.

వరద నిరోధకపు పనులకు 1959-60 లో కోటి రూపాయలు ఖర్చుపెట్టాలను కొంటున్నాము.

జాతీయ భీమా కార్పొరేషన్

పూనా, మార్చి 11: జాతీయ భీమా కార్పొరేషన్ పట్టాదారులకు త్వరలోనే బోనస్‌లు ఇప్పించగల అవకాశం ఏర్పడవచ్చునని ఆ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ పి. ఏ. గోపాల కృష్ణన్ జల్లడి చేశారు.

ఇప్పుడు ఈబోనస్ మదింపునుగూర్చి పని జరుగుతోంది. ఇది పూర్తయ్యేటప్పటికి రెండుమూడు నెలలు పడుతుంది. ఆ తర్వాత బోనస్ ఇప్పించడాన్ని గురించిన నిర్ణయం జరుగుతుంది అని ఆయన అన్నారు.

సమాజ వికాస విస్తరణ

వార్షిక కృషి సమీక్ష

1959 జనవరి 1 వ తేదీనాటికి 16 కోట్ల 50 లక్షలమందికి పైగా ప్రజలకుసమాజ వికాస కార్యక్రమాలు వర్తింపచేయబడ్డాయని, 1958-59 వసంవత్సరపుసమాజ వికాససహకారమంత్రిత్వశాఖ వార్షికనివేదికవల్ల తెలుస్తున్నది. అంటే భారతదేశపు గ్రామీణ జనాభాలో నూటికి 56 వంతులకు ఈ కార్యక్రమం యిప్పుడు విస్తరింపచేయబడిందన్న మాట. ఆ తేదీన ఈ కార్యక్రమం 2405 బ్లాకులకు అనగా 302947 గ్రామాలకు వర్తింపచేశారు.

1958 సెప్టెంబరు 30 వ తేదీ వరకు ప్రభుత్వం ఈ కార్యక్రమం క్రింద రూ 103.38 కోట్లు వెచ్చించగా సగదు రూపంలోను వస్తురూపంలోను శ్రమదానం రూపంలోను ప్రజలు చేసిన సహాయం విలువ రూ 65.98 కోట్లు, అంటే ప్రజలుచేసిన సహాయ ప్రభుత్వం వ్యయంలో నూటికి 64 వంతులు ఉంది. అంతక్రితం సంవత్సరంలో ప్రజలుచేసిన సహాయం 60 శాతం మాత్రమే ఉంది.

ప్రణాళికా ప్రాజెక్టుల సంఘం పరిశీలక బృందం చేసిన సిఫార్సులను అనుసరించి, కార్యక్రమాన్ని సుస్థిర పరచడానికి ప్రాజెక్టులను రూపొందించడంలోను అమలు జరపడంలోను ప్రజల సహకారాన్ని సాధించడానికి, అధికారాన్ని బాధ్యతలను వికేంద్రీకరించడానికి తీసుకున్న అనేక నిర్ణయాలు ఈ నివేదికలో పొందుపరచారు.

గ్రామ పంచాయతీలను ఆరోగ్య మంత్రిత్వశాఖ నుండి 1958 మార్చిలో సమాజ వికాస మంత్రిత్వశాఖకు బదిలీ చేశారు. సహకార సహకారోద్యమం ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖనుండి 1958 డిసెంబరు 30వ బదిలీ చేయబడ్డాయి. ఈమంత్రిత్వశాఖకు సమాజవికాస, సహకార మంత్రిత్వశాఖ అని పేరుమార్చడం అయింది.

సవరించిన కార్యక్రమం

సమీక్షాకాలంలో జాతీయ విస్తరణ దశ, తీవ్రదశ, తీవ్రోత్తరదశల మధ్య విభేదాన్ని రద్దుచేయడం అయింది. పాత విధానం స్థానే కొత్త కార్యనిర్వహణ విధానాన్ని ప్రవేశపెట్టడం అయింది. ఈ కొత్త విధానం క్రింద కార్యక్రమం రెండు దశలుగా సాగుతుంది. ఒక్కొక్క దశకు అయిదేసి ఏళ్లు పడుతుంది. మొదటిదశకు 12 లక్షల రూ. లు రెండవదశకు 6 లక్షల రూ.లు బడ్జెటు ఏర్పాటు చేస్తారు. 1963 అక్టోబరు నాటికి ఈ కార్యక్రమాన్ని యావత్తు దేశానికి విస్తరింపచేయాలని నిర్ణయించారు. దాళ్వా, సార్వా ఉద్యమాలలో బ్లాకు ఏజెన్సీ, గ్రామ సహాయకులు ప్రముఖపాత్ర వహించారని నివేదికలో పేర్కొనబడింది. ఎరువుల కోసం తీవ్రమైన గిరాకీ ఏర్పడింది. గిరాకీకి సరిపడగా ఎరువులను సరఫరా చేయడం సాధ్యంకాలేదు. 1958 సెప్టెంబరు 30 తో అంతమైన సంవత్సరంలో 48,24,000 మణుగుల మేలిరకం విత్తనాలను పంపకం చేయడం జరిగింది. అంతక్రితం సంవత్సరంలో 47,31,000 మణుగుల మేలిరకం విత్తనాలు పంపకం చేయబడ్డాయి. 1958 సెప్టెంబరు 30 తో అంతమైన సంవత్సరంలో 1,38,59,000 మణుగుల రసాయనిక ఎరువులు సరఫరాకాగా, అంతక్రితం సంవత్సరంలో 1,09,42000 మణుగుల రసాయనికి ఎరువులు సరఫరా అయ్యాయి. 25 లక్షల ఎకరాలలో పచ్చి ఎరువులు వేశారు. 25 లక్షల కంపోస్టు గోతులలోనిఎరువు వినియోగించబడింది. రైతుల పొలాలలో విస్తరణ ఏజెన్సీవారు 18.45 లక్షలసార్లు ప్రయోగనలు ప్రదర్శనలు చేశారు.

బ్లాకులలో పశుపోషణకు సంబంధించిన కనీస కార్యక్రమం రూపొందించి, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమలు జరిపాయి. 1958 సెప్టెంబరుతో అంతమైన సంవత్సరంలో, 14000 మేలిజాతి జంతువులు సరఫరా చేయబడ్డాయి. అంతక్రితం సంవత్సరంలో 12000 మేలిజాతి జంతువులను సరఫరా చేశారు. 1958 సెప్టెంబరుతో అంతమైన సంవత్సరంలో 20000 మేలిజాతి పక్షులను సరఫరా చేయడం జరిగింది.

గాల్ల వ్యాధి నిరోధనల పథకాన్ని కూడా పూర్తిగా వినియోగ పరుచుకున్నారు. ఈ పథకం అమలు జరిపిన దాదాపు 3,51,90,000 పశువులను వైద్య పరీక్షచేసి యీ వ్యాధి నిరోధానికి తగు చర్యలు తీసుకున్నారు. జిల్లాలలో కౌరువులు- దొరువులలో విస్తృతంగా చేపల పెంపకానికి తలపెట్టిన కనీస కార్యక్రమాన్ని చాలా రాష్ట్రాలు అమలు జరిపాయి. బ్లాకు ప్రాంతాలలో కౌరువులూ, కాలువలలో మేలిరకం చిరుచేపల పెంపకం కార్యక్రమాన్ని కూడా కొనసాగించారు.

చిన్నరకం నీటి వనరులను గురించి ప్రస్తావిస్తూ, ఆ రంగంలో అభివృద్ధి కృషి నాలాటికి విస్తరిస్తున్నదనీ యీ నివేదిక పేర్కొన్నది. చిన్నరకం నీటి వనరులను అభివృద్ధిపరచే కార్యక్రమం క్రింద 1956-57 లో 424 లక్షల రూపాయలూ, 1957-58 లో 698 లక్షల రూపాయలూ, 1958 ఏప్రిల్ నుంచి 1958 సెప్టెంబరు వరకూ 285 లక్షల రూపాయలూ ఖర్చయింది. మరమ్మతుల కార్యక్రమం పట్ల కూడా శ్రద్ధ వహించబడింది. ఆంధ్రప్రదేశ్ కేరళవంటి రాష్ట్రాలలో వీటిని అమలు జరిపే బాధ్యత పంచాయతీలకూ సహకార సంఘాలకు అప్పగించారు; ఇతర రాష్ట్రాలు కూడా యీ అవశ్యకాన్ని గుర్తించాయి,

గ్రామ లఘుపరిశ్రమల కార్యక్రమం క్రింద, శిక్షణ-ఉత్పత్తి కేంద్రాలను శిక్షణ కేంద్రాలుగా పునర్వ్యవస్థీకరిస్తున్నారు. ఉత్పత్తి కార్యక్రమాన్ని పారిశ్రామిక సహకార సంఘాలూ, లేదా అవి యింకా యేర్పడని చోట్ల ప్రారంభంలో ప్రభుత్వమూ నిర్వహిస్తున్నాయి. కుటీర లఘుపరిశ్రమల సమూహ పథకాలను మూడేళ్ల పాటు అమలు జరిపి ఫలితాలను పరిశీలించే నిమిత్తం 1956 ఏప్రిల్ 1 వ తేదీన ప్రారంభించారు. ఆ పథకాల గడువును యిప్పుడు 1961 మార్చి నెలాఖరు వరకు పొడిగించారు.

20 గ్రామీణ పారిశ్రామిక కేంద్రాలలో మూడింట నిర్మాణాల పనిపూర్తి అయినట్లు యీ నివేదికలో పేర్కొనబడింది. మరికొన్ని యింకా నిర్మాణంలో వున్నాయి. గ్రామ కుటీర పరిశ్రమలలో ఉత్పత్తి అయిన సరుకులకు విక్రయ సౌకర్యాలు కల్పించడం క్లిష్టమైన సమస్యగానే పరిణమించిందికాని, ఆ సరుకులు స్థానికంగానే అమ్ముడు పోయేటట్లు సమాజాభివృద్ధి బ్లాకులలో ప్రత్యేక కృషి జరుగుతున్నది.

కుటుంబ నియంత్రణ

బ్లాకులలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రనూతి, శిశు సంక్షేమ కార్యక్రమంలో జతపరిచారు. గ్రామ సేవకుల, గ్రామ సేవికల, సాంఘిక విద్యా వ్యవస్థాపకుల శిక్షణ కేంద్రాలలో కుటుంబ నియంత్రణను గురించి కూడా బోధిస్తున్నారు.

1958 సెప్టెంబరు 30 వ తేదీవరకూ కొత్తగా త్రివ్వన మంచినీటి బావుల సంఖ్య 1,29,000 మరమ్మతు చేసిన బావుల సంఖ్య, 1,95,000.

ప్రాథమిక పాఠశాలలకు పిల్లలు ఎక్కువ మంది హాజరయ్యేటట్లు చూసేందుకూ, త్రేయినింగు పొందని టీచర్లను తీసివేసేందుకూ, ఎలిమెంటరీ పాఠశాలలను జేనిక్ పాఠశాలలుగా మార్చేందుకూ రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకుంటున్నాయి.

సాంఘిక విద్యా కార్యక్రమం క్రింద, యువజన బృందాలనూ, కర్షక బృందాలనూ, గ్రామ నాయకుల శిక్షణ శిబిరాలనూ వ్యవస్థీకరించే కార్యక్రమాలపట్ల శ్రద్ధ వహిస్తున్నారు.

మహిళల సంక్షేమ కార్యక్రమాలు

మహిళల కార్యక్రమాలను గురించి ప్రస్తావిస్తూ, 1958 సెప్టెంబరు 30 వ తేదీన 2278 బ్లాకులలో మొత్తం 19,100 మహిళా సమితులు పని చేస్తున్నాయని యీ నివేదిక పేర్కొన్నది. వాటి సభ్యత్వం రెండు లక్షల 99 వేలు. అభ్యుదయ భావాలు గల గ్రామీణ మహిళలు యీ కార్యక్రమాన్ని అమలు జరపడంలో ముఖ్య సేవికలకూ, గ్రామసేవికలకూ తోడ్పడుతున్నారు. బ్లాకు అభివృద్ధి సంఘాలలో చాలా వరకూ మహిళలను సభ్యులుగా చేర్చుకుంటున్నారు. అన్ని రాష్ట్రాలూ, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, బొంబాయి, మద్రాసు, త్రిపురాలు స్త్రీల పారిశ్రామిక సహకార సంఘాలను ప్రోత్సహిస్తున్నాయి.

కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ కృషితో సమన్వయపరచే కార్యక్రమం 78 బ్లాకులలో ప్రారంభమయింది.

జీవీయాంగ మంత్రిత్వ శాఖ సహకారంతో ఆదివాసుల సంక్షేమంకోసం ప్రారంభించిన 42 ప్రత్యేక బహుళార్థ సాధక కేంద్రాలలో సిబ్బంది పరిస్థితి చెప్పతగ్గ దగినంతగా మెరుగుపడిందనీ, అభివృద్ధిపథకాలు త్వరితగతిని అమలు జరుగుతున్నాయనీ కూడా యీ నివేదిక పేర్కొన్నది.

గ్రామీణ గృహ నిర్మాణశాఖలు దాదాపుగా అన్ని రాష్ట్రాలలోనూ నెలకొల్పబడ్డాయి. ఈ పథకాలను బ్లాకులలో అమలు జరపడానికి రాష్ట్రాలకు 1,000 గ్రామాలు ఎన్నుకోబడ్డాయి. గత సంవత్సరం 500 గ్రామాలకు వర్తింపచేయబడ్డాయి.

జాతీయ శాస్త్రవిజ్ఞాన పరిశోధన కేంద్రాలలో జరిపిన ప్రయోగాల ఫలితంగా రూపొందించిన విధానాలను గ్రామీణులకు వివరించేకృషి ముందుకు సాగింది. నల్లరేగడిమట్టిలో ఇటుకలు తయారుచేయడానికీ, గ్రామ ప్రాంతాలలోని గృహాల గోడలపై నీ

ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య ప్రవేశపెట్టేందుకు రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం

కేంద్ర నిర్ణయం: లోక్‌సభలో విద్యామంత్రి శ్రీమాలి వివరణ

ప్రాథమికపాఠశాలలు త్వరలో ప్రాతిపదిక విద్యాశాలలుగా మారే సూచన

న్యూఢిల్లీ, మార్చి 17 : వెనుకబడివున్న రాష్ట్రాలు 6–11 ఏండ్లమధ్య వయస్సులోవుండే బాలబాలికలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాసదుపాయాలు సమకూర్చేందుకు కేంద్రప్రభుత్వం ప్రత్యేకసహాయం చేయ నిశ్చయించిందని విద్యామంత్రి డా॥ కె. యల్. శ్రీమాలి ఇవ్వాళ లోక్‌సభలో తెలిపారు.

దేశంలోని ప్రాథమికపాఠశాలలన్నిటిని రెండు మూడేండ్లలో ప్రాతిపదిక విద్యాపాఠశాలలుగా మార్చివేయటానికి ఉద్దేశిస్తున్నట్లున్నూ, ఈ సందర్భంలో కూడా కేంద్రం రాష్ట్రప్రభుత్వాలకు విరివిగా దన్నుసహాయం చేస్తుందనికూడా ఆయనచెప్పారు.

లోక్‌సభలో నేడు విద్యాశాఖకు కర్చు సంవత్సరం అంచనా వేసిన ఖర్చు పద్దుపై చర్చ జరిగింది. ఈ పద్దు మొత్తం 80 కోట్లు పెంచిరుకు.

శేఠ్ గోవిందదాస్ వివిధ భాషల్లో ముఖ్యంగా హిందీలో, సాహిత్యం వృద్ధి చేసేందుకు 5 కోట్లు కేటాయించాలన్నారు. అధికార భాష అయేటందుకు తగినట్లుగా హిందీని పెంపొందించటానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు చాలా అసంతృప్తికరంగా వున్నవనీ, హిందీ లిపి విషయంలో ఇకనైనా ఒక నిర్ణయం చేయాలనీ ఆయన అన్నారు.

శ్రీ పి. కె. వాసుదేవన్ నాయర్ రాజ్యాంగం నిర్దేశించిన కాలపరిమితిలోగా బాలబాలికలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాసౌకర్యాలు కలిగించలేకపోవటం శోచనీయమన్నారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల అవసరాలు, సమస్యలపట్ల ప్రభుత్వం కచేరీ తప్పక తీసుకోవాలనీ, ప్రతి [illegible] పెట్టాలనీ, ప్రతి [illegible] దేశసేవ చేసే [illegible] కర్తవ్యపరత్వాన్ని [illegible] చేసే విషయం [illegible] పాలనీ ఆయ[illegible] కాంతం [illegible] వుంటారన్ని కాలు [illegible] కర్పటం కాగుండలేదనీ [illegible] ప్రభుత్వాలాయణ్ సింగ్ [illegible] విశ్వవిద్యాలయం వ్యవహారా[illegible] ప్రభుత్వం కలగజేసుకోవ్నందుకు [illegible]ర్పుండాలు.

ఇంగ్లీషు స్థానే హిందీని అధికార భాషగా చేయటంలో ఆలస్యం కూడదు, ప్రభుత్వోద్యోగాల విషయంలో హిందీయేతర ప్రాంతాలవారికి కొన్ని [illegible]లు ప్రత్యేకిస్తే ఈ విషయంలో [illegible]కున్న భయాలకు తావుండదనీ [illegible]

[illegible]కానికి ప్రాధాన్యం

[illegible]ఎస్. ఆనే భారతీయ [illegible] మూలధారమైన [illegible] భాషల్లోనూ తగినంతగా [illegible] విద్యార్థులకిచ్చే శిక్షణ అసం[illegible] వుంటుందనీ, పైన్సు చదవ[illegible] సంస్కృతభాషాభ్యాసం ఆటం[illegible]కుండా వుండేటట్లు పాఠ్యప్రణా[illegible]ను మార్పు చేయాలని అన్నారు.

సంస్కృత భాషా జ్ఞానం ఇంతో[illegible] అంతో ఉన్నవారినిగానీ భారతజాతి రాయభారిగా నియమించరాదనికూడా శ్రీ ఆనే సూచించారు.

శ్రీ వీర్ బల్ సింగ్ కాలేజీలలో [illegible] పోధనాసాధనంగా హిందీ, ప్రాంతీయ భాషలుకూడా వుండాలన్నారు. శ్రీ [illegible] ఎ. కట్టి కాలేజీలలో, స్కూళ్ళలో [illegible]మతం బోధించాలన్నారు. ప్రాతిపదికవిద్య, మూడేండ్ల డిగ్రీకోర్సు పనికి రాదన్నారు. పెడ్యూల్డు కులాల వారికిచ్చే స్కాలర్‌షిప్పు మొత్తాలు పిల్లకొకటి అంటే ఒకటి చూడాలన్నారు. శ్రీ సిబ్బన్‌లాల్ సక్సేనా కాశీ హిందూ విశ్వవిద్యాలయానికి తిరిగి స్వాతంత్ర్యమిచ్చి, దాని వ్యవహారాలను పరిశీలించేందుకు పార్లమెంటు సభ్యులతో కూడిన ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలన్నారు.

అర్హులైనవెదలకు విద్యావకాశం

ఇదలలో అర్హులైనవారికి విద్యావకాశం కలిగించేందుకు ప్రభుత్వం ఒక పథకం తయారుచేయాలని శ్రీ టి. గణపతి సూచించారు. వెనుకబడిన కులాలకు [illegible]న్న పోకర్యాలను వినియోగించుకోలేనే ఆస్థ ప్రతివారిలోనూ కనిపి[illegible]న్నదనీ, ఈ కులాల సంఖ్య [illegible]యటికాయేడు పెరిగిపోతున్నదనీ, [illegible]న్న వాళ్ళూ, డబ్బు పెట్టి పిల్లలకు [illegible]పు చెప్పించుకోగలవాళ్ళూ కూడా ఈ పోకర్యాలను వినియోగించుకోవటం [illegible]తోందనీ ఆయన అన్నారు.

వ్యవసాయంలో శిక్షణ యిచ్చే [illegible]మీణ పాఠశాలలకు ఇచ్చే గ్రాంట్లను [illegible]పెంచాలనీ, ఆ శిక్షణ కాంక్షిం[illegible]యులుగా నియమించేందుకు అధరువు కల్పించవలసిందిగా ప్లానింగ్ కమీషన్‌ను కోరాను. వారు ఈ యేడాది అమోదం తెలిపితే ఈ ఉపాధ్యాయులను కానుకబడిన రాష్ట్రాల అధీనంలో వుంచుతాము.

మూడవ ప్రణాళికా కాలానికి అవసరమయే ఉపాధ్యాయులను సిద్ధం చేసుకొనేందుకు రాష్ట్రాలు అమలు జరిపే శిక్షణ కార్యక్రమానికి కూడా సహాయం చేసే విషయం ప్రభుత్వ ఆలోచనలో వున్నది.

మూడవ ప్రణాళికా కాలంలో ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యావకాశాలు కలిగించేందుకు అంతా సిద్ధం చేయబడి వుంది. అయితే ఇందుకు 800 కోట్ల రూపాయలు అవసరం. ఈ మొత్తం దొరికితే లక్ష్యాన్ని సాధించగలం.

ప్రాథమిక దశలోనే పైన్సు బోధించటానికి తగిన ఏర్పాట్లు చేసేందుకు ఒక కొత్త పథకం వేశాము. ప్రతి రాష్ట్రంలోనూ కొన్ని ప్రాంతాలను ఎంచి వాటికి పైన్సు బోధన విషయంలో సలహాలిచ్చేందుకు కొందరిని సమకూర్చుతాము. విద్యార్థులలో పైన్సు అంటే ఆసక్తి పెంపొందించటానికి ఏమి చేయాలో వారు సూచిస్తారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు 'పైలట్ ప్రాజెక్టులు' ఏర్పర్చటానికి కావలసిన మొత్తాలను తానే ఇవ్వాలని కేంద్రప్రభుత్వం ఉద్దేశించింది.

ప్రాథమిక విద్యను వ్యాపింపచేసే విషయంలో రెండు సమస్యలు వున్నాయి. ఒకటి బాలికల విద్య. బాలికల విద్య బాలుర విద్యకంటే చాలా వెనుకపడివుంది. రెండవది ఆర్థికంగానూ, విద్యావిషయకంగానూ వెనుకబడివున్న రాష్ట్రాలలో ఈ విద్యావ్యాప్తి మందగమనంగా వుండటం బాలికల విద్య సత్వరాభివృద్ధికి చాలా చర్యలు తీసుకొన్నాము. ఇందుకోసం ఖర్చుపెట్టవలసిన దాంట్లో రాష్ట్రాలు వేసుకోవలసిన 25% వాటాను అవి వేసుకొన్నా వేసుకోనకపోయినా, కేంద్రం వాటా 75% ఇవ్వటానికి నిర్ణయించాము. బాలికలకు వేరే సెకండరీ స్కూళ్ళు, హాస్టళ్ళతో కూడా, ఏర్పాటు చేయటానికి కేంద్రం సహాయం చేస్తుంది. ఈ స్కూళ్లను రాష్ట్రప్రభుత్వాలు అభివృద్ధి కార్యక్రమంలో చేర్చితే వాటికిఅయే ఖర్చులో సగపాలు కేంద్రం ఇస్తుంది. ఆడవాళ్ల కాలేజీలకు హాస్టళ్లు కట్టించటానికి అయే ఖర్చులో 75% భరించటానికి విశ్వవిద్యాలయ ఆర్థికసహాయసంఘం అంగీకరించింది.

స్కూలుపిల్లలకు మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేయటం ఉచిత నిర్బంధ విద్యాప్రణాళికలో భాగమే. కొన్ని రాష్ట్రాలలో ఈ ఏర్పాటు ప్రారంభించారు. మద్రాసు ఈ విషయంలో ప్రశంసనీయమైన పనిచేసింది. ఈ భోజనాలు ఏర్పాటుచేయటానికి అయేఖర్చులో సగపాలు కేంద్రం భరిస్తుంది.

ప్రయివేటు విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనంచేసుకోవాలనే దానికి నేను ఒప్పుకోను. జాతీయోద్యమం అప్పుడు అందులో భాగంగా ప్రారంభించబడి, విద్యాపునర్నిర్మాణానికి తోడ్పడిన ముఖ్యమైన సంస్థలకు కొన్నిటికి ఆర్థికసహాయంచేసే విషయమై సలహాఇచ్చేందుకు ఒక కమిటీని నియమించబోతున్నాము.

విద్యాలయాల్లో ప్రవేశాలు

స్కూళ్ళలో, కాలేజీలలో విద్యార్థులను చేర్చుకోవటం దేశ ఆర్థిక అవసరాలకు అనుగుణంగా జరిగేందుకుగాను, ఇప్పుడు పరిశ్రమలలోనూ, ఇతర వృత్తులలోనూ పట్టభద్రులెందరున్నారో పర్యవేయించి, ముందు ముందు ఏ వృత్తికి ఎంతమంది విద్యావంతులు కావలసివస్తారో మదింపు వేయించేయించాలని ప్రభుత్వం వుద్దేశిస్తోంది. విద్యావంతులైన నిరుద్యోగుల సంఖ్య పెరగకుండా చేయాలని ప్రభుత్వం తలుస్తోంది. సౌకర్యతలు లేనివారిని కాలేజీలలో చేరనిచ్చి, విద్యావకాశాలను వృథా చేయటం మంచిదికాదు. విశ్వ విద్యాలయ ఆర్థికసహాయ సంఘం కూడా ఈ విషయమై ఆలోచిస్తోంది. పయ్యి మందికి మించి చేర్చుకోరాదని కాలేజీలకు సలహాలిస్తోంది. ప్రత్యేక సందర్భాలలో 1500 మందిని చేర్చుకోవచ్చునని చెబుతున్నది.

హిందీ అభివృద్ధికి ప్రోత్సాహం

హిందీ అభివృద్ధికి, వ్యాప్తికి చురుకుగా పనిచేసేటందుకు చకచక డిక్షనరీలు ఏర్పాటు చేయటానికి ఆలోచిస్తున్నాము, హిందీ ఉపాధ్యాయులను తయారు చేయటానికి ప్రాధాన్యమిస్తున్నాము. ఇందు నిమిత్తం హిందీయేతర ప్రాంతాలలో వారికోరికపై ట్రెయినింగ్ కాలేజీలు ఏర్పాటు చేస్తాము. పీఠికయే ఖర్చువంతగా కేంద్రం భరిస్తుంది.

సంస్కృతం

సంస్కృత భాషాభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి సలహాలిస్తూ వుండేందుకు ఒక కేంద్రమండలిని త్వరలో స్థాపించాలని కొంటున్నాము. ఈవిషయమై పరిశీలనగావించిన సంఘం నివేదికను విద్యామంత్రిత్వశాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయ ఆర్థికసహాయ సంఘము, విశ్వవిద్యాలయాలూ పరిశీలిస్తున్నవి.

విద్యార్థులచే నిర్బంధంగా దేశసేవ చేయించే విషయమై ఏమి చేయాలో ఆలోచిస్తున్నది ప్రభుత్వ ఆలోచనలో వున్నది.

కాశీ హిందూ విశ్వవిద్యాలయం అవరణలో పాయుధ పోలీసులున్నది ఆ విశ్వవిద్యాలయం కార్యనిర్వాహక వర్గం కోరికమీదనేకాని, ప్రభుత్వ కోరికపై కాదు. పోలీసులను పంపించి చేయవలసిందే, కాదనను. అయితే ఆ పని చేయవలసింది ఆ కార్యనిర్వాహక వర్గం. ప్రభుత్వం వారి వ్యవహారాలలో కలగజేసుకోవటానికి నేను ఒప్పుకోను అని డాక్టర్ శ్రీమాలి అన్నారు.

సిమ్లాట విద్యాశాఖ ఖర్చుపద్దుకు సభవారు అమోదం తెలిపారు.

'భారతపాక్ సమస్యల పరిష్కారానికి ప్రతిబంధక మేర్పడింది'

అమెరికా పాకిస్తాన్‌ల సైనిక సంధి: ప్రధాని నెహ్రూ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 17 : పాకిస్తాన్‌కు అమెరికా చేస్తున్న సహాయంవల్ల, పాకిస్తాన్ మొండితనం అధికంకావడమేగాక, భారతదేశం పాకిస్తాన్‌లమధ్యవున్న తగాదాలు పరిష్కారం కాకుండా వుండడానికికూడా కారణం ఏర్పడుతోందని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు పార్లమెంటులో ప్రకటించారు.

పార్లమెంటులో విదేశాంగ నీతిని గూర్చి జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ పాకిస్తాన్ – అమెరికా సైనికసంధిని గురించి, బాగ్దాదు సంధి, మనిలా సంధులను గురించిగూడామాట్లాడారు.

(శ్రీ నెహ్రూ ప్రసంగం పాఠాంశాన్ని నిన్నటే ప్రకటించియున్నాం)

"ఇరాక్‌లో విప్లవం తర్వాత బాగ్దాద్ సంధి పని పూర్తిఐపోయింది. అది గతించింది. అప్పుడు అమెరికా ఆ సంధి దేశాలకు కొన్ని వాగ్దానాలు ఇచ్చి, వాటి ప్రకారం ఈ విడిసంధులు వ్రాసుకుంది. అంటే ఆ బాగ్దాద్ సంధి స్థానే ఈ విడిసంధులు అవతరించాయని అర్థం" అన్నారు.

ఇప్పుడు ఈ సంధిని భారత దేశాన్ని దృష్టిలో పెట్టుకొని చేసుకోలేదని అమెరికావారు అంటున్నా, వాస్తవంలో ఈ సంధి పాకిస్తాన్ మొండితనాన్ని పెంపు చెందిస్తోందని, పాకిస్తాన్ వాయకులు ఈ సంధిని భారతదేశానికి విరుద్ధంగానే కుదుర్చుకున్నామని బాహాటంగా చెబుతున్నారని, అందువల్ల అమెరికా ఎన్ని హామీలు ఇచ్చినా, ఈ సంధినిగూర్చి భారతదేశం ఆందోళన చెందక తప్పడం లేదని శ్రీ నెహ్రూ విశదం చేశారు.

సైనిక కూటాలు

సైనిక సంధులను, కూటాలను సర్వసాధారణంగా విమర్శిస్తూ, వీటివల్ల అనుకున్న ప్రయోజనం ఎక్కడా కల్గినట్లు కన్పించడం లేదని ప్రధానమంత్రి చెప్పారు. బాగ్దాద్ సంధి అంటూ పుట్టిన తర్వాత, మధ్యప్రాచ్యంలో జరిగిన అల్లకల్లోలాలే ఇందుకు తార్కాణం అనీ, ఈ సంధులవల్ల కష్టం, అశాంతి తప్ప ఇంకో ప్రయోజనం ఒనగూడినట్లు కన్పించడం లేదని చెప్పారు.

మనిలా సంధిని గూర్చి మాట్లాడుతూ, దీనికి, అసలు కొగితంమీద తప్ప, ఇంకో బోట స్థితివున్నట్లే కన్పించడం లేదని, అందువల్ల బాగ్దాద్ సంధి తాలూకు తగాదాలవంటి తగాదా ఇక్కడ ఇంకా అభివ్యక్తం కాలేదని శ్రీ నెహ్రూ అన్నారు.

భారతీపాక్ సంబంధాలు

భారతదేశం, పాకిస్తాన్ సంబంధాలను గురించి మాట్లాడుతూ పాకిస్తాన్‌తో వున్న అన్ని సమస్యలను భారతదేశం శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలని చూస్తూనే వున్నదని, అయితే వాటికిఅమెరికాపాకిస్తాన్ సైనిక సంధివంటి సంధులు అడ్డం వస్తున్నాయని, ఈ విషయాన్ని అమెరికాలో గూడావాలా మంది, పెద్దనాయకులతో సహేతుకమైనదే వున్నారని, అయితే ఇప్పుడు ఈ జంఖాలంలో బాగా ఇరుక్కుపోయి వున్నందున, శాంతిని కాంక్షించి బయటపడాలంటే వారికి ముఖం చెల్లక, కష్టం అవుతోందని ప్రధానమంత్రి చెప్పారు.

జాత్యహంకారం ఖండన

దక్షిణ ఆఫ్రికా జాతి విభేదతత్వాలను, ఆఫ్రికాలో ఇతర ప్రదేశాలలో వ్యక్తం అవుతున్న శ్వేతజాత్యహంకారాన్ని శ్రీ నెహ్రూ ఖండించారు. సంయుక్త అరబ్ రిపబ్లిక్ ఇరాక్‌ల మధ్య వచ్చిన తగాదాను గురించి ప్రస్తావించి, "ఈ రెండు రాజ్యాలు మనకు కావలసినవే. అందువల్ల వీరి మధ్య తగాదారావడం నాకు కష్టంగా వుంది." అన్నారు.

గోదావరి తీరాన ఉక్కుకర్మాగారం

కేంద్రానికి రాష్ట్రప్రభుత్వ విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 18 : "గోదావరి తీరంలో ఒక ఉక్కుకర్మాగారాన్ని స్థాపించవలసిందని రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరినట్లు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవ్వాళ శాసనసభకు తెలియజేశారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి ప్రశ్నకు సమాధానమిస్తూ అయితే ఈ సందర్భంలో కేంద్రంతో రాయబారం ప్రారంభం కాలేదనీ ఈ పథకం ఎంతవరకు కార్యరూపం దాలుస్తుందీ ఇప్పుడే చెప్పటం కష్టమనికూడ ముఖ్యమంత్రి అన్నారు.

మాంగనీసు ఖనిజమునకు వసూలు అవుతున్న సెస్సులో కేంద్రానికి వాటా లేదని ముఖ్యమంత్రి శ్రీ యం. సత్యనారాయణరాజుకు తెలియజేశారు.

రాయల్టీలను పెంచే అవకాశంలేదనీ అయితే మాంగనీసు ఖనిజమును ప్రభుత్వ వాణిజ్య సంస్థద్వారా ఎగుమతిచేయించే విషయం ఆలోచనలో వుందని చెప్పారు. అందువలన ఎగుమతులద్వారా లభించే లాభంలోకూడ వాటా రాగలదన్నారు.

శ్రీ యం. నరసింగరావు కార్యక్రమం

హైద్రాబాదు, మార్చి 18: రవాణాశాఖమంత్రి శ్రీ యం. నరసింగరావు 22 నే అరుంగల్, తలకొండపల్లి దిండి మన్నూరు, నాగర్ కర్నూలు వచ్చి 25 నే తిరిగి వస్తారు.

నాగపూర్ నిర్ణయాల అమలుకు తీవ్రమైన ప్రచారం అవసరం

ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో ప్రధానమంత్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 17 : నాగపూరు నిర్ణయాలను ఆచరణలో పెట్టవలసిన అవసరం గురించి ప్రచారం తీవ్రంగా చేయాలని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో అన్నట్లు తెలిసింది.

నాగపూర్ నిర్ణయాలను వ్యతిరేకించేవారు చురుకుగా పనిచేస్తున్నారనీ, కాంగ్రెస్ వెనుకబడిపోరాదనీ ఆయన హెచ్చరించారట.

ఈ సమావేశం ఇవ్వాళ ఇక్కడ ప్రారంభమైంది. రేపూ, ఎల్లుండీకూడా జరుగుతుంది. దేశ రాజకీయపరిస్థితినీ, కాంగ్రెస్ విధానాన్ని సమీక్షించుకోవటానికి కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

నేటి సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధి, అధ్యక్షస్థానంనుంచి, నాగపూరు నిర్ణయాలు సామాన్యప్రజలలో ఉత్సాహం కలిగించాయని అన్నట్లు తెలిసింది. అయితే ఈ నిర్ణయాలు కాంగ్రెస్ కార్యకర్తలలో కొంతకిలో ఆశాభంగం కలిగించినవనీ, అందుకు కారణం కాంగ్రెస్‌లోనూ, ప్రభుత్వంలోనూ కొన్నిలోపాలనీ ఆమె అన్నారట.

కాంగ్రెస్‌లో ముఠాలు ఏర్పడకుండా చేయటానికి కూర్గు ఖచ్చితమైన కార్యక్రమాన్ని కాంగ్రెస్ వారి ముందు వుంచట మేననీ, సుశిక్షితులైన కార్యకర్తలు వుండటం అవసరమనీ కూడా ఆమె అన్నట్లు తెలిసింది.

శ్రీ నెహ్రూ కాంగ్రెస్ తటస్థ కర్తవ్యం పంచాయతీలనూ, సహకార సంఘాలనూ ఏర్పాటు చేయటమనీ, కాంగ్రెస్ వారు మనస్ఫూర్తిగా పూనుకొని ఈ పని చేయాలనీ అన్నారట. నాగపూరు తీర్మానాలు కాంగ్రెసు వారిలో సామూహిక భావన కలిగించాయనీ, అది చాలా మంచి పరిణామమని కూడా ఆయన అన్నారట.

దేశంలో జనాభా సాలుకు 2% చొప్పున పెరుగుతున్నదనీ, సంపదను 5% చొప్పున వృద్ధి చేసుకొంటే గాని ఈ పెరిగే జనాభా అవసరాలను తీర్చుకోవటం, మొత్తంమీద అభివృద్ధిని సాధించటం సాధ్యంకాదనీ, ఇందుకు పారిశ్రామికాభివృద్ధి శీఘ్రగతిని జరగటం అవసరమనీ శ్రీ నెహ్రూ హెచ్చరించారట.

ప్రధాని రెండవ ప్రణాళిక గురించి చాలాసేపు మాట్లాడుతూ ప్రణాళిక విజయవంతం కావాలంటే ప్రజలలో ఇది అత్యంత అవసరమైనదనే భావం కలగటం, అందరూ కష్టపడి పని చేయటం అవసరమని అన్నారట.

సమావేశంలో వివిధ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల అగ్రనాయకులు ఆయా విషయాలపై వారివారి అభిప్రాయాలను వెల్లడించినట్లు తెలిసింది.

కర్నూలు–కడప కాల్వలో నీటిసప్లయి

హైదరాబాదు, మార్చి 18 : — కర్నూలు–కడపకాలవద్వారా నీటి సరఫరాను మార్చి 81 వరకు పొడిగించాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు నీటి పారుదల మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు నిన్న శాసనసభలో చెప్పారు.

కాలవ మరమ్మతులకోసం నీటి సరఫరాను మామూలుగా మార్చి 16 తో ఆపివేస్తారు.

వంద్యాల, శిరువెళ్ల శాఖాకాలలోని చెలిమీద పెట్టుకోవడం నీటి సరఫరా వ్యవధిని పొడిగించినట్లు మంత్రి తెలియజేశారు.

'పిడేశీ ద్రవ్యానికి భారతదేశం చిక్కులు పడవలసిన పనిలేదు'

ఋణదాతల హామీ: ఈ ఏడాదికి 30 కోట్ల డాలర్లు లభించేసూచన

వాషింగ్టన్, మార్చి 17 : భారత దేశానికి ఋణాలు ఇస్తున్న 5 పెద్దరాజ్యాలు ప్రపంచ బ్యాంకు సమావేశమై, విదేశీద్రవ్యం విషయంలో ఇంకో సంవత్సరం పాటు భారత దేశం బేఫర్వాగా వుండవచ్చునని కూడా హామీ ఇచ్చారు. ఈ ఐదురాజ్యాల నుండి ఈ ఏడాదికి మరో 30 కోట్ల డాలర్ల ఋణ సహాయం లభించవచ్చని తెలుస్తోంది.

భారతదేశం విదేశీద్రవ్యం సమస్యలనుగూర్చి ఈఐదు రాజ్యాలు–అమెరికా, బ్రిటన్, పశ్చిమజర్మనీ, కెనడా, జపాన్‌లు–ఇక్కడ ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడి రెండురోజులపాటు కలుసుకొని మంతనాలు సాగించి, ఈ నిర్ణయానికి వచ్చాయి.

వీరు ఈ నిర్ణయానికి వచ్చినట్లు నేడు ప్రపంచబ్యాంకు ప్రకటించింది.

అయితే వీరు ఎంత మొత్తం ఇచ్చేదీ మాత్రం తెలియరావడంలేదు. కాని, ప్రచారంలోవున్న వార్తలను బట్టి 30 కోట్ల డాలర్ల దాకా అప్పులు మంజూరు చేయవచ్చునని తెలుస్తోంది.

ఏప్రిల్ నెల మొదలుకొని, ఆతర్వాత 12 నెలల్లోను ఈ అప్పులు భారత దేశానికి లభ్యం అవుతాయి.

ఇప్పుడు ఇక్కడ జరిగిన సమావేశం వివరాలను ప్రపంచబ్యాంకు తన ప్రకటనలో ఈవిధంగా తెలియజేస్తోంది: "మొన్న ఆగస్టునుంచి భారతదేశం విదేశీద్రవ్యం చిక్కులు కొంత తగ్గినట్లు ఈరాజ్యాలు గమనించాయి. అదికాక ఆ ఆగస్టునుంచి భారతదేశంలో పరిస్థితులుగూడా కొంత చక్కబడినట్లు వీరు గుర్తించారు.

"ఈసమావేశంలో ఈ 5 దేశాల ప్రతినిధులుచేసిన ప్రకటనలన్నీ సేమిఇచ్చిన హామీలవల్ల సేమి, భారతదేశం తన అభివృద్ధి ప్రణాళికలను నిర్భయంగా అమలు జరుపుకోగల అవకాశం ఏర్పడుతున్నట్లే తోస్తోంది. విదేశీ ద్రవ్యం విషయంలో పెద్ద చిక్కు లేదూ పొందకుండానే, ఈకార్యక్రమాన్ని భారతదేశం నిర్వహించుకోవచ్చు."

జరిగిన ఆగస్టునుంచీ భారతదేశం ఒక విధమైన ఆర్థిక విధానాన్ని అనుసరిస్తోంది. అటువంటి విధానాన్ని అనుసరిస్తేనే, డబ్బు పుడుతుందని ఈ దేశాలు ఆ ఆగస్టులో జరిగిన సమావేశంలో భారతదేశానికి తెలియజేశాయి. ఇప్పుడు ఇకముందుగూడా భారతదేశం అదే విధానాన్ని అనుసరిస్తుందన్న భావంతోనే వీరు ఈ హామీలు ఇస్తున్నారని ప్రపంచ బ్యాంకు ఉద్యోగులు చెబుతున్నారు.

నిరుడు ఆగస్టులో జరిగినట్లే, ఇప్పుడు జరిగిన ఈ సమావేశంగూడా చాలా రహస్యంగా జరిగింది. ఈ ఐదు దేశాలలో ఏ దేశం ఎంత అప్పు ఇవ్వడానికి అంగీకరించిందో, ఏ నిష్పత్తిలో ఈ అప్పులు పుడుతాయో, ఏమిటో, ప్రపంచ బ్యాంకు ఉద్యోగస్తులెవ్వరూ చెప్పడంలేదు.

ఈ అప్పులు ఇచ్చేవారిలో ప్రపంచ బ్యాంకు గూడా ఒకటి.

ఇప్పుడు ఈ 5 దేశాలు భారతదేశంతో విడివిడిగా మంతనాలు సాగిస్తాయని, ఆ మంతనాలు సాగిన తర్వాతనే, ఏ దేశం ఎంత అప్పు ఇచ్చేదీ తేలుతుందని పరిశీలకులు చెబుతున్నారు.

మాస్కో, మార్చి 16 : సమర్‌ఖండ్ కమ్యూనిస్టుపార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ అరిఫ్ అలీమోవ్ ఉజ్‌బెకిస్తాన్ రిపబ్లిక్ ప్రధానిగా నియుక్తులైనారని సోవియెట్ వార్తాసంస్థ 'టాస్' నేడు ప్రకటించినది.

శ్రీ మన్సూర్ మిర్జా అభిమెడోవ్ స్థానంలో శ్రీ అలీమోవ్ ప్రధానిగా నియుక్తులైనారు. శ్రీ అభిమెడోవ్‌ను ఉజ్‌బెక్ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం నుంచి బర్తరఫ్ చేశారు.

యింకా ఎక్కువ ప్రమాదం జరిగియుండేది.

శ్రీ సూరయ్య నాయకత్వాన పోలీసులుచేసిన సహాయం చెప్పదగ్గది. గ్రామ పంచాయితీ అధ్యక్షుడు శ్రీ ముళ్లపూడి రామారావు నాయకత్వాన ఆ గ్రామంలోని రైతులు చేసిన కృషి ప్రత్యేకంగా ప్రశంసించదగినది.

కలెక్టరు రెడ్‌క్రాస్ నిధినుంచి రు 500 అప్పటికప్పుడే బాగ్దానము చేసి సహాయపడ్డారు. డిప్యూటీ కలెక్టరు రు 10 విరాళమివ్వగా యితరులు మరికొందరు వారికి తమ తమ శక్తి ననుసరించి తోడ్పడ్డారు.

ఈ విపరీత నష్టాన్ని గురించి ధనం, ధాన్యం, గడ్డి, బట్ట వగైరా వస్తురూపంగా తోడ్పడి నష్టపడిన వారికి సహాయపడవలసినదిగా జిల్లా కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ మాలే వెంకట నారాయణ విజ్ఞప్తి చేస్తున్నారు.

సభలు–సమావేశాలు

ఆంధ్ర ప్రదేశ్ షెడ్యూల్ తరగతుల సంక్షేమ సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం ఏప్రిల్ 5 న విజయవాడలో జరుగుతుంది.

రాయచోటి తాలూకా తృతీయ ప్రాథమికోపాధ్యాయ మహాసభ ఈనెల 22 న రాయచోటిలో జరుగుతుంది.

వంగూరు గ్రామంలో 250 ఇండ్లు దహనం

"రు 1,50,000 ఆస్తినష్టం"

ఏలూరు, మార్చి 18: గత సాయంకాలం ఏలూరు తాలూకా వంగూరు గ్రామంలో సుమారు 200 ఇండ్లు పరశురామప్రీతి అయినవి. సుమారు రు 1,50,000 ఆస్తి నష్టమైంది. 1000 బస్తాల ధాన్యం, రు 5000 విలువగల గడ్డివాములూ, 4 పశువులూ, నష్టమైనవి. ఇద్దరు స్త్రీలూ, యిద్దరు యువకులు గాయపడ్డారు. అధికారులు అనుపత్రికి పంపించారు. ప్రస్తుతం వారి స్థితి కుదుటపడింది.

ఈవార్త తెలిసినంతనే జిల్లా కలెక్టరు శ్రీ మధుసూదనరావు, డిప్యూటీ కలెక్టరు శ్రీ వెంకట్రామయ్య, తహశీల్దారు శ్రీ వీరభద్రాచారి రెవిన్యూ ఇన్‌స్పెక్టరు తదితర అధికారులు జిల్లా కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ వెంకట నారాయణ వంగూరు గ్రామానికి వెళ్ళారు. ఏలూరు అగ్నిప్రమాద నివారణశాఖ ఉద్యోగులు శ్రీ బసవయ్య నాయకత్వాన ప్రశంసనీయమైన కృషి చేయకపోతే యింకా ఎక్కువ ప్రమాదం జరిగియుండేది. శ్రీ సూరయ్య నాయకత్వాన పోలీసులుచేసిన సహాయం చెప్పదగ్గది. గ్రామ పంచాయితీ అధ్యక్షుడు శ్రీ ముళ్లపూడి రామారావు నాయకత్వాన ఆ గ్రామంలోని రైతులు చేసిన కృషి ప్రత్యేకంగా ప్రశంసించదగినది.

కలెక్టరు రెడ్‌క్రాస్ నిధినుంచి రు 500 అప్పటికప్పుడే బాగ్దానము చేసి సహాయపడ్డారు. డిప్యూటీ కలెక్టరు రు 10 విరాళమివ్వగా యితరులు మరికొందరు వారికి తమ తమ శక్తి ననుసరించి తోడ్పడ్డారు.

ఈ విపరీత నష్టాన్ని గురించి ధనం, ధాన్యం, గడ్డి, బట్ట వగైరా వస్తురూపంగా తోడ్పడి నష్టపడిన వారికి సహాయపడవలసినదిగా జిల్లా కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ మాలే వెంకట నారాయణ విజ్ఞప్తి చేస్తున్నారు.

మీరు మలబార్ గ్లోరీ టాయిలెట్ సబ్బును ఎన్నుకొన్నది చాల మంచిపని

ది వెజిటబుల్ సోప్ వర్క్స్, కోజికోడ్. 1.

చీరాల మునిసిపాలిటీ

టెండరు నోటీసు

చీరాల మున్సిపాలిటీ 1979–80 సంవత్సరమునకు 28–8–59 తేది సాయంత్రం 4 గంటలకు ఈ దిగువ నుదహరించబడిన పనులకు, సప్లయిలకు, సీలువేయబడిన టెండర్లు తీసికొనవ సంతకముచేసినవారిచే తీసుకొనబడును. అచ్చు మరియు కైండింగు పనులు, లైటింగు పామాసులు ఫ్లేచురీ పామాసులు, కిరసనాయిలు, సైటుసాయిలు డ్రమ్ములు, చీపుళ్ళు గంపలు, సున్నము, మోటారుసామాలు, ఉడ్సు పైప్ బండ్లు కుదున్నలు (ప్రోలుబకు మనుష్యులతో సహా) ఆయుర్వేద వైద్యశాలకు మూలికలు, బొగ్గులు వంటచెరుకు, పైప్ కుండీలు, హాబండ్లు వగైరా రి

క్రీడారంగం

బెంగాల్, రైల్వేల జట్లు హాకీ పోటీల్లో

హైదరాబాదు, మార్చి 17: జాతీయ హాకీ ఛాంపియన్ షిప్ పోటీలలో, బెంగాల్, రైల్వేల జట్లు మళ్ళీ సెమిఫైనల్స్ ఆడాయి. కాని ఏజట్లూ గోలుచేయలేకపోయినందున ఆట డ్రా అయింది.

సెమిఫైనల్స్‌లో ఈ రెండు జట్లు మొదట్లో మార్చి 15న ఆడాయి. కారోళ్ళ గోలుచేయడంతో ఆట డ్రా అయింది. అందువల్ల ఇవాళ మళ్ళీ ఆడాయి. మళ్ళీ డ్రాఅయింది.

రైల్వేలజట్టు, ఆట గెలుపొందాలని చాలా పట్టుదలగా ఆడి, అనేకసార్లు దాడులు చేసింది. కాని బెంగాల్ జట్టు ఆటగాళ్లు ముఖ్యంగా దేశముఖ్ గట్టిగా ప్రతిఘటించారు. తమజట్టు ఆటలో వీగిపోకుండా నిలుపగలిగారు. బెంగాల్ జట్టు చాలా అలసినట్లు కన్పించింది. అందుచేత, ఎదుటిజట్టు పైచెయ్యి తీయాలని కూడా చాకచక్యం చూపలేక, ఆటలో ఓడిపోకుండా ఆత్మరక్షణ చేసుకోవడంతోనే, బెంగాల్ తృప్తి పడింది.

రైల్వేల జట్టులో ఆరోరా, చాలా ప్రతిభ చూపించాడు. రైల్వే దాడులను పన్నినది, అవ్యూహాలను నిర్వహించింది ముఖ్యంగా అతనే. దక్షిణ పార్శ్వపు ఆటగాడు రఘుబీర్, కీలక స్థానంలో ఉన్న బలబీర్, వామ పార్శ్వపు ఆటగాడు ఎర్మన్‌లు అతనికి ఎంతో చేదోడువాదోడుగా నిలిచారు.

ఈ ముగ్గురిని జయప్రదంగా నిరోధించడమే బెంగాల్ తన లక్ష్యంగా పెట్టుకొని ఆడింది.

ధ్యాన్‌చంద్ హాకీ

హైదరాబాద్, మార్చి 17: ఈమధ్య నిలిపివేయబడిన అఖిలభారత ధ్యాన్‌చంద్ హాకీ టూర్నమెంటు తిరిగి ఈ సంవత్సరం నవంబరులో సికిందరాబాద్ జింఖానా మైదానంలో జరుగుతుంది. హైదరాబాద్ హాకీ అసోసియేషన్ మాజీ గౌరవ కార్యదర్శి అహమ్మద్ మొహియుద్దీన్ ఈసంగతి ఇవాళ ప్రకటించాడు.

న్యూజిలాండ్-ఇంగ్లండ్ టెస్ట్ డ్రా

ఆక్లండ్, మార్చి 18: న్యూజిలాండ్, ఇంగ్లండ్ జట్లకు ఇక్కడ జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్ట్, తెంపిలేని కారణంగా డ్రా అయింది.

స్కోరు: న్యూజిలాండ్ 181, ఇంగ్లండ్ ఏడు వికెట్లకు 811.

భద్రాచలం తాలూకా గ్రామాధికార్ల సమ్మె

భద్రాచలం, మార్చి 17: భద్రాచలం తాలూకాలోని గ్రామాధికారులకు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల గ్రామాధికారులతో సమానంగా వేతనాలు ఇవ్వనందుకు అసంతృప్తిగా, తమకు అప్పగించిన అదనపు పనిని చేయడం మానివేశారు.

ఇవాళ్టి నుంచి జరిగే జమాబందీ వాయిదా పడదని సబ్‌కలెక్టరు చెప్పారు. రైతుల దరఖాస్తులను తీసుకుంటారు. లెఖ్ఖలు తయారు కావడం వల్ల ఖాతాల తనిఖీ శిస్తు లెఖ్ఖల తనిఖీమాత్రం జరగవన్నారు.

గుడివాడ భీమవరం రైళ్ల సంఖ్య తగ్గింపు

రైల్వే అధికారి వివరణ

భీమవరం, మార్చి 6: రాజమండ్రిలోని దక్షిణ, రైల్వే ప్రాంతీయ కార్మిక సంఘ సభ్యులు సూపరింటెండెంటు శ్రీ కాలకృష్ణ అధ్యక్షతన రాజమండ్రి రైలు స్టేషన్ వద్ద సమావేశం జరిగింది. గుడివాడ - భీమవరం చిన్న మార్గంలో రైళ్ళు ఇప్పటికంటే ఎక్కువ వేగంగా నడవడానికి వీలుగా రైళ్ల సంఖ్యను తగ్గించారని రైల్వే అధికారి చెప్పారు. రాజమండ్రి స్టేషన్‌లోను ఏర్పాటు చేయవలసిన పొదుపు చర్యలను వివరించారు.

నరసాపురం నుంచి కాకినాడకూ, రాజమండ్రికి నేరుగా రైళ్లు నడపవలసిన అవసరాన్ని సభ్యులు వివరించగా అట్లా నేరుగా రైళ్లను నడిపితే కొన్ని చిక్కులు వస్తవనీ, రైళ్లు రాకపోకలు ఆలస్యం అవుతవనీ రైల్వే అధికారి చెప్పారు. (స్వ. వి.)

శ్రీ బదరీ యాత్రా స్పెషల్ సర్వీసువారి బదరీ - బ్రహ్మకపాలం కాశీయాత్రలు

సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర

13-4-59 న రాజమండ్రి నుండి బయలుదేరును. పూరీ - కాశీ - గయ - ప్రయాగ - అయోధ్య - లక్నో - హరిద్వార్ - కురుక్షేత్రం - ఢిల్లీ - ఆగ్రా - నాసిక్ - బొంబాయి ఎండరి మొదలైన నవి. 2పూటలు భోజనంతో బదరీతోసహా సంపూర్ణయాత్రకు టిక్కట్టు రు. 375

వివరములకు:

శ్రీ బదరీయాత్రా స్పెషల్ సర్వీసు, మంత్రివగడవారి వీధి కాకినాడ.

ఉజ్‌బెక్ జానపద కళోత్సవాలు మాస్కోలోని పుష్కిన్ లలితకళల వస్తుప్రదర్శనశాలలో ప్రారంభమైనాయి. ఎడమనుంచి కుడికి ఉజ్‌బెక్ కళాకారుడు శ్రీ యస్. అబ్దుల్లా ఏల్ భారత పత్రికా విలేఖరులు శ్రీ వీరేంద్ర కుమార్ శుక్లా శ్రీ అమ్‌జాద్ యూసుఫ్‌జాన్.

అమెరికా సర్వనిరసనకు భారతపరిషత్తు సన్మానం. శ్రీ హారీ ఫ్లెసనర్ అమెరికా వ్యాపారస్తుడు. వీరు అమెరికా పత్రికలను ప్రజలకు ఉచితంగా పంపిణీచేసే ఒక కార్యక్రమాన్ని నెలకొల్పారు. అమెరికాలో పలకొలది మంచి ఉపయోగకరమైన పుస్తకాలను సేకరించి, దక్షిణభారతదేశంలో మణిపాల్‌లోని విద్యాపరిషత్తుకు బహూకరించటంద్వారా చిరంతనమైన సేవ చేసినందుకుగాను, యీ పరిషత్తు వీరిని యిటీవల సన్మానించింది. ప్రత్యేకపటప్రదానోత్సవం సందర్భంలో పరిషత్తు సంగీతపాఠశాల విద్యార్థుల సంగీత నృత్య ప్రదర్శనంజరిగింది. ఫ్లెసనర్ దంపతులు, ప్రదర్శనాన్ని తిలకిస్తున్నారు. వారిప్రక్కన పరిషత్తు రిజిస్ట్రార్ డా॥ టి. ఎం. ఎ.పాయ్ ఆసీనులైఉన్నారు.

మాల్దీవులలో తిరుగుబాటు

బ్రిటన్ లేవదీయించిందా?

మద్రాసు, ఏప్రిల్ 17: మాల్దీవులలో తిరుగుబాటును బ్రిటన్ ప్రోత్సహించి లేవదీయించిందని, అక్కడ తనకు విమాన స్థావరాలు ఇవ్వడంలో మాల్దీవుల ప్రభుత్వం పేచీ పెడుతోంది గనుక, బ్రిటన్ ఇట్లా చేస్తోందని కొన్ని వార్తలు ప్రచారంలోకి వస్తున్నాయి.

ఇదేరకమైన భావాన్ని ఒక మాల్దీవియన్ మంత్రిగూడా నేడు వెల్లడి చేశారు. అయితే విమాన స్థావరం విషయంలో బ్రిటన్‌తో సామ్యంగా తేల్చుకోడానికే తాము సిద్ధంగా వున్నట్లుగూడా ఈ మంత్రి తెలియజేశారు.

మాల్దీవుల వ్యవహారాన్ని గూర్చి అక్కడి మంత్రులు, ప్రభుత్వ ప్రతినిధులు సింహళ ప్రధానితోను, భారత ప్రధానితోను మంతనాలు సాగించారు. "మా స్వాతంత్ర్యాన్ని భారత ప్రధాన మంత్రి బలపరిచారు. స్వాతంత్ర్యానికి భంగంలేని విధంగా బ్రిటన్‌తో ఒప్పందము వ్రాసుకోడానికి మాకు ఎటువంటి అభ్యంతరమూ లేదు" అని మాల్దీవుల ప్రభుత్వ ప్రతినిధి శ్రీ జక్కి అన్నారు.

అయితే బ్రిటన్ ఈ ప్రభుత్వం మాటను ఎంతవరకు పట్టించుకుంటుందన్నది ప్రశ్నగా వుంది. ఎందుచేతనంటే, ఇప్పుడే ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బ్రిటన్ అక్కడ చాలా పనులు చేస్తోంది. ప్రభుత్వం అనుమతి లేకుండా విమానాశ్రయ నిర్మాణం సాగించడం; ప్రభుత్వ కాగితాలను విరుద్ధంగా ఆహార ధాన్యాలను దిగుమతి చేయడం, పంచడం; విదేశీ ద్రవ్యాన్ని తెచ్చి చలామణిలో పెట్టడం మొదలైన పనులన్నీ చేస్తుంది.

ఈ మాల్దీవుల విషయం నేడు భారత పార్లమెంటులో గూడా కొంత ప్రస్తక్తి వచ్చింది. శ్రీ వాజపేయి అనే ఆయన ఒక విరామ తీర్మానాన్ని తెచ్చారు. కాని దాన్ని సభాపతి "ఈ విషయం మనకు సంబంధించిందికాదు" అని త్రోసివేశారు.

ఈ సందర్భంలో ప్రధానమంత్రి కల్పించుకొని, ఈ మాల్దీవుల వ్యవహారం సామ్యంగా పరిష్కారం అవుతుందనే తాము అనుకుంటున్నామని, ఏ దేశం గాని విదేశ స్థావరాలకు తలఒగ్గడం మంచిది కాదని చెప్పారు.

హిందీ వ్యాసరచన పోటీ ఫలితాలు

దక్షిణ భారత హిందీ ప్రచార సభ ప్రకటన

మద్రాసు, మార్చి 18: దక్షిణ భారత హిందీ ప్రచార సభ కేంద్ర అరిక సభాయంతో దక్షిణాది రాష్ట్రాలలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన హిందీ వ్యాసరచన పోటీ ఫలితాలను ప్రకటించారు. ఈపోటీలో 291 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రాలవారీగా ఈక్రింది వారు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందారు:

ఆంధ్ర ప్రదేశ్: 1. డి. బి. వండరి నాథ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆరుమూరు 2. వి. బుచ్చి అయ్యవార్లు శ్రీ రామిరెడ్డి ఉన్నత పాఠశాల, రాయవరం 3. శ్రీ పాద భాస్కరరావు ఎస్. ఆర్. బి. ఉన్నత పాఠశాల రాయవరం.

మద్రాసు: 1. ఎస్. ఆర్. చంద్రశేఖరన్, మధుర 2. టి. ఎం. కోశాన్ రాం, మధుర 3. వి. దయానిధి, కుంబకోణం.

మైసూరు: 1. మోహన్ మూల్చంద్ జైన్, బీజాపూర్. 2. బి. ఉమేష్ సుల్వా, సులియా 3. గణపతి భట్, సిద్దాపూర్.

కేరళ: 1. పమూరి ఇందిర, తల్లమంగళం. 2. యస్. సరస్వతి త్రివార్ రం. యస్. బాలసుబ్రహ్మణ్యం, కొట్టాయం.

తెలంగాణ ప్రాంతీయ సంఘం ఏర్పాటు సార్థకం

సిఫార్సులన్నీ ప్రభుత్వం అమలు చేస్తున్నదని అచ్యుతరెడ్డి వెల్లడి

హైదరాబాదు, మార్చి 17: తెలంగాణా ప్రాంతీయ సంఘం ఏర్పాటు మంచిదేనని దాని వునికి సార్థకమైనదని ప్రాంతీయసంఘం అధ్యక్షుడు శ్రీ కె. అచ్యుతరెడ్డి అన్నారు.

నిన్న పత్రికాప్రతినిధుల సమావేశంలో సంఘం గత కొన్ని నెలల నుండి చేసిన పనిని వివరించేస్తూ ప్రాంతీయసంఘం చేసిన సిఫార్సులను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించారని వాస్తవానికి ముఖ్యమంత్రి నిబంధనలకు లోబడి ప్రాంతీయసంఘానికి సర్వస్వేచ్ఛ ఇచ్చారనీ శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు.

రాష్ట్ర పునర్నిర్మాణచట్టంక్రింద రాష్ట్రపతి ప్రాంతీయ ప్రయోజనాలు దెబ్బతినకుండా ఎన్నికైన ప్రతినిధులకు అవకాశం కలిగించేనిమిత్తం గత ఫిబ్రవరిలో పంజాబ్ ఆంధ్రప్రదేశ్‌లకు ఈ ప్రాంతీయ సంఘాలను ఏర్పాటు చేశారు. కాని అవి జరైనుండి పని ప్రారంభించాయి.

ఇంతవరకు ఈ ప్రాంతీయసంఘం 16 సమావేశాలుజరిపి అనేక నూచనలు చేశారు. వానిలో చాలనూచనలను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

"ప్రాథమిక, సెకండరీ విద్యారంగంలో చాల మంచిపని జరిగింది. ప్రాంతీయ సంఘం శ్రీ వి. వి. నరసింహారావు అధ్యక్షతను ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేశారు. వారి సిఫార్సులనన్నింటిని ప్రభుత్వంవారు ఆమోదించారు.

విద్యారంగంలో కృషి

తెలంగాణాలో సంవత్సరానికి 400 ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయాలని కోరిన ఉపాధ్యాయులకు శిక్షణ సౌకర్యాలు కల్పించాలని ఉపసంఘం సిఫార్సు చేశారు. తెలంగాణాకు ఆంధ్ర ప్రాంతం నుండి ఉపాధ్యాయులను రప్పించటానికి సంఘం యిష్టపడలేదు. ఈసంవత్సరం 2 బోధనాసంస్థలను ఏర్పాటుచేశారు. ప్రాథమిక ఉపాధ్యాయుల జీతాలు, శెలవు నిబంధనలు గూర్చి కొన్ని సౌకర్యాలు సూచించారు. సెకండరీ పాఠశాలల గూర్చి కూడ ఆలోచిస్తున్నారు. ఇకముందు ముల్కీలను అర్హతలను బట్టి వృత్తి కళాశాలలో చేర్చుకుంటారు. నగరాలకు 30% జిల్లాలకు 70% చేసిన మండల విభజన అల్లా వుంటుంది. తెలంగాణాలో పనిచేసే ఆంధ్ర వుద్యోగుల పిల్లలకు అర్హతలను బట్టి స్థానం ఇస్తారు. అట్లాంటి సౌకర్యం ఆంధ్రలో పనిచేసే తెలంగాణా వుద్యోగుల పిల్లలకుకూడ వుంటుంది. వృత్తి కళాశాలలో 16% స్థానాలు హరిజనులకు 18% వెనుకబడిన తరగతుల వారికి కేటాయించారు. వైద్య కళాశాలల్లో మొత్తం మీద 80% స్థానాలను స్త్రీల కోసం ప్రత్యేకించారు. హరిజనులకోసం కేటాయించిన స్థానాలకు తగినంతమంది అభ్యర్థులు లేనప్పుడు వెనుకబడిన తరగతుల వారికి ఆ స్థానాలను ఇవ్వాలని కేంద్రం సూచనకు ప్రాంతీయ సంఘం, ఉస్మానియా విశ్వవిద్యాలయంకూడ వ్యతిరేకించాయి.

ఈ సిఫార్సులన్నింటినీ ప్రభుత్వం వారు అంగీకరించారు. ఆంధ్రలోవలె 7వ తరగతి వరకు జీతాల మినహాయింపు తెలంగాణాకు వర్తింపజేయటానికి ప్రభుత్వం సుముఖంగా వున్నారు.

అభివృద్ధి కార్యక్రమాలు

ఉపసంఘాలలో మరొక ప్రధానమైనది ప్రణాళికా రచన, అభివృద్ధి సంఘం. దీనికి కాకరు మర్రి చెన్నారెడ్డి అధ్యక్షులు. ఈ సంఘం డిపార్టుమెంటుల వారీగా సవివరంగా అభివృద్ధి పనులను పరిశీలించి ప్రాంతీయ కేటాయింపులు మురిగిపోకుండా చూస్తున్నారు. మంత్రులు ఉపసంఘం సమావేశాలకు హాజరై ఉపయుక్తమైన సలహాలు ఇచ్చి సహకరిస్తున్నారు.

ప్రజారోగ్యశాఖలోతప్ప ప్రాంతీయ సంఘం సిఫార్సులను ప్రభుత్వం విధిగా ఆమోదించవలసిన ఇతర విషయాలలో జరిగిన అభివృద్ధి మూడు స్థాయి సంఘాలద్వారా పరిశీలన జరిగింది.

తెలంగాణాకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ప్రాంతీయ సంఘం తమ సిఫార్సులను త్వరలోనే చేయగలదు.

సహకార రంగంలో ప్రాంతీయ సంఘం తెలంగాణాలో సహకార సంఘాల ప్రజాస్వామ్య స్వభావం చెడకుండా చూడగలిగారు. ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం పొందే సంఘాలకు ఆర్థికార్హతను కార్యదర్శులు గనియమిస్తారు కాని ఆ నియామకాలను సంఘాలతో సంప్రదించి చేస్తారు. మూడు సంవత్సరాలలో సహకార సంఘాలు స్వయంసమృద్ధను, స్వయంశక్తివంతం కాగలవని ఆశిస్తున్నాను. ప్రాంతీయ సంఘం కృషి ఫలితంగా ప్రభుత్వం హైదరాబాద్ కేంద్ర సహకార బ్యాంకు మూలధనాన్ని 2 లక్షల నుండి 30 లక్షలకు పెంచారు ఇందువలన రిజర్వు బ్యాంకునుండి కోటి రూపాయలు అప్పు తీసుకొనటానికి వీలుకల్గింది.

ప్రాంతీయ సంఘం ఇంతవరకు 16 పార్లు సమావేశమైంది. 14 తీర్మానములకు 9 తీర్మానములను ఆమోదించారు. మిగిలిన వానిలో మూడు తీర్మానాలు ఉపసంహరించుకోబడ్డాయి. ఒక తీర్మానాన్ని నిరాకరించారు. మరొక తీర్మానం పరిశీలనలో వుంది" అని శ్రీ అచ్యుతరెడ్డి చెప్పారు.

బర్మా భారతీయులు 17 మంది పంపివేత

న్యూఢిల్లీ, మార్చి 16: ఇటీవల బర్మానుంచి 17 మంది భారతీయులను స్వదేశానికి పంపివేయటం జరిగిందనీ, మరో 14 మందిని పంపనున్నారనీ, ప్రధాని శ్రీ నెహ్రూ, లోక్‌సభలో శ్రీ రఘునాథ్‌సింగ్ ప్రశ్నకు యిచ్చిన లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు.

వీరిపై ఎలాంటి ఆరోపణలు జరిగింది తెలియదన్నారు. అయితే వీరు "అవాంఛనీయులైన పరాయివారు"అని బర్మా ప్రభుత్వం పేర్కొన్నట్లు ప్రధాని తెలిపారు. ఇందులో కొందరు విదేశీద్రవ్యపు నిబంధనలకు భిన్నంగా నడవటం, ధాన్యాన్ని అక్రమంగా నిలవచేసి బ్లాక్ మార్కెట్‌లో అమ్మటం, యింకా యితర సాంఘిక వ్యతిరేక కార్యకలాపాలు జరిపినట్లు తెలియవచ్చిందని శ్రీ నెహ్రూ చెప్పారు.

పునరావాస పరిశ్రమల సంస్థ

న్యూఢిల్లీ, మార్చి 16: తూర్పు పాకిస్తాన్‌నుంచి వచ్చిన నిర్వాసులకు ఉద్యోగాలు కల్పించటంలో సహాయపడే నిమిత్తం, కలకత్తాలో పునరావాస పరిశ్రమలసంస్థ ఒకటి త్వరలో నమోదు అవుతుందని పునరావాసశాఖ ఉపమంత్రి శ్రీ పి. యన్. కాస్కర్ లోక్‌సభలో చెప్పారు. నిర్వాసులకు కొత్త పరిశ్రమలను నెలకొల్పటానికి యీ సంస్థ సహాయపడుతుంది.

శ్రీ చెల్లపిల్ల వెంకటశాస్త్రి వర్ధంతి సభ

పాతుర్లు, మార్చి 9: శ్రీ భారతీ సమితి ఆధ్వర్యాన కీర్తిప్రపూర్ణ చెల్ల పిల్ల వెంకటశాస్త్రి వర్ధంతిసభ శ్రీ టి. వీరాంజనేయులు అధ్యక్షతన జరిగింది.

కేరళలో రెవెన్యూబోర్డు రద్దును ప్రభుత్వం ఆలోచన

తిరువేంద్రం, మార్చి 17: కాష్టి పరిపాలన సంస్కరణల సంఘం సిఫార్సులను అనుసరించి రెవెన్యూ బోర్డును రద్దు చేయటానికి ఆలోచిస్తున్నామని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు శాసనసభలో వెల్లడి చేశారు.

ఢిల్లీలో సిక్కుల ప్రదర్శన

గురుద్వారాల నిర్వహణలో జోక్యానికి నిరసన

న్యూఢిల్లీ, మార్చి 15: పంజాబు ప్రభుత్వం గురుద్వారాల నిర్వహణ విషయమై చేయతలపెట్టిన కొత్త శాసనానికి ప్రాతికూల్యం వెల్లడిస్తూ ఇవ్వాళ ఇక్కడ సిక్కులు ప్రదర్శనం జరిపారు.

పిదప జరిగిన సభలో శిరోమణి అకాలీదళం ప్రధాన కార్యదర్శి సర్దార్ గోపాల్ సింగ్ క్వాలీ 'పంథ్' స్వాతంత్ర్యాన్ని రక్షించుకునేందుకు సిక్కులు 'మోర్చా' ప్రారంభించటానికి సంసిద్ధులు కావాలని హెచ్చరించారు. పంజాబు ప్రభుత్వం తలపెట్టిన కొత్తశాసనం సిక్కుల మతవ్యవహారాలలో ప్రత్యక్షంగా జోక్యం కలుగజేసుకోవటం కిందికే వస్తుందనీ, తమ మత స్వాతంత్ర్యాన్ని కాపాడుకునేందుకు సిక్కులు ఎంతటి త్యాగాలకైనా సరే వెనుతీయరనీ ఆయన అన్నారు.

పిమ్మట సభలో చేసిన తీర్మానంలో 'మోర్చా' ప్రస్తక్తి ఏమీలేదుకాని మతవ్యవహారాలలో ప్రభుత్వం జోక్యానికి యికమీదట ఎట్టి సావకాశమూ లేకుండా చేయటానికి అకాలీదళం సర్వథా ప్రయత్నిస్తుందని వున్నది.

మాస్టర్ తారాసింగ్‌ను అరెస్టుచేసినందుకు తీవ్రనిరసనను తెలుపుతూ వేరొక తీర్మానం చేయబడింది.

ప్రదర్శనంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 50 వేల సైనికులు కుసిక్కులు, పసిపిల్లబాలాదీ కుంటి గుడ్డివారుకూడా పాల్గొన్నారు. ఎర్రకోట వద్ద కవాతు మైదానంనుంచి ప్రొద్దున 11 గంటలకు బయలు దేరిన ఈ ప్రదర్శనపు వూరేగింపు సాయంత్రం 5 గం. కు న్యూఢిల్లీలోని రాకబ్‌గంజ్ గురుద్వారా వద్దకు చేరింది. ప్రదర్శకులు ధ్యాన్ గురునానక్, సత్ గురునానక్, అనితప్ప అన్య నినాదాలేమీ చేయలేదు. అంతా ప్రశాంతంగా జరిగిపోయింది.

పోలీసు ఉద్యోగులు కాని స్టేబుల్సు జాడాపు కాలుగువేల మంది ప్రదర్శనానికి బందోబస్తుగా నియుక్తులైనట్లు అధికారులు తెలిపారు.

పాక్-అమెరికా సైనిక సంధి

అందీయేవ్ విమర్శ

శ్రీనగర్, మార్చి 16: పాకిస్తాన్-అమెరికాల ప్రాసుకున్న రక్షణ సమాధానం ఆత్మరక్షణకోసం వ్రాసుకున్నదేనని చెప్తున్న వాదాలు నిస్సారాలైనవని, పాకిస్తాన్ ఇరుగు పొరుగు రాజ్యాలలో యుద్ధాన్ని కోరుతున్న రాజ్యాలు ఏవీ లేనప్పుడు ఇటువంటి సంధులకు అర్థం వేరే చెప్పుకోవలసి వుంటుందని రష్యా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ అంద్రియేవ్ నేడు ఇక్కడ వివరించారు.

"పాకిస్తాన్ మీద దాడి చెయ్యాలనుకుంటున్న దేశం ఏదీ ఇక్కడ కన్పించడంలేదు. అందువల్ల ఈ సంధితో పాకిస్తాన్ ఇరుగు పొరుగు రాజ్యాలను, రష్యా, ఏషియాభయంలో పెట్టేద్దామన్న ఉద్దేశంతో అమెరికా పాకిస్తాన్‌లు యోచిస్తున్నాయని తేటతెల్లం అవుతోంది. దేశం అభివృద్ధికోసం పాటుపడే ఏ ప్రభుత్వమూ, దేశము, ఇటువంటి సంధులకు దిగదు" అని గూడా ఆయన అన్నారు.

సమితి కూటాలవల్లగాని, విజిగేషు సంధులవల్లగాని, దేశాలు, జాతులు బాగుపడినజాడ ఎక్కడా కన్పించదన్నారు.

కార్మికులతో వినోద అవశ్యకత

నూతనభవన ప్రారంభోత్సవం

నెల్లూరు, మార్చి 17: దక్షిణరాష్ట్ర చీఫ్ కమిషనర్ అల్ నూరతీం పెండేంటు శ్రీ కె. బి. రావు గత శనివారం నెల్లూరు కోర్టుల్సు వద్ద సర్ యాప్లీబిగ్స్ ఇన్‌స్టిట్యూట్ నూతనభవనమునకు ప్రారంభోత్సవం జరిపారు. డిప్యూటీ చీఫ్ అకౌంట్సు ఆఫీసరు శ్రీ ఎ. సామాల్ కుమార్ అధ్యక్షత వహించారు.

రోజంతా శ్రమపడిన తమ కార్మికులు విశ్రాంతి తీసుకొనేందుకు తగ్గట్టి భవనం ఏర్పాటు చేసినందుకు కార్మికులను శ్రీ రావు అభినందించారు.

ఈ సందర్భంలో ఆంధ్రరాష్ట్రపనులు, ప్రభుత్వ ఉద్యోగుల అర్టు అకాడమీవారు తెలుగు, తమిళంలో నాటికలను ప్రదర్శించారు.

చెన్నపురి ఆంధ్ర మహాసభ నాటికల పోటీ

మద్రాసు, మార్చి 18: చెన్నపురి ఆంధ్ర మహాసభ నిర్వహించే నాటికల పోటీలో పాల్గొనదలచిన వారు తమకు పంపుచేసే వ్యవధిని ఏప్రిల్ 21 తేదీవరకు పొడిగించారు.

ESTD.1937 Reg No. 143936.

తాజాగా వుండడానికి కుప్పతనం, నాణ్యానికి 20 ఏండ్లపై నుంచి పేరు పొందింది

పి. సి. పి. కాఫీ

Regd. No. 143937.

తయారు చేయువారు:

ప్లాంటర్స్ కాఫీ ప్రాపగాండ, గుంటూరు

బ్రాంచీలు:

అరండల్‌పేట (గుంటూరు), బాపట్ల, చీరాల, గుడివాడ, మాచెర్ల, మచిలీపట్నం, పట్నంబజారు, (గుంటూరు) తెనాలి, విజయవాడ



నిత్య మనోహరమైన

కాశ్మీరు

వసంతకాలంలో అత్యంత మనోహరంగా ఉంటుంది

తిరిగి వసంతం తొంగి చూచినరికి, సెలయేళ్లు మెలికలు తిరుగుతూ నర్తనలు పోతాయి; పర్వతాలు, పచ్చికలు క్రొత్త యవ్వనం దాల్చి, చింత సొబగులు సంతరించుకుంటాయి. వివిధ వర్ణాల, వివిధ సౌరభాల ప్రకృతి లోయలంతటా పరచుకొంటుంది. షాలిమార్‌లోని పట్టులాగ మెరసిపోయే పచ్చికలు, మజిలీ చేయడానికి మనోరంజకంగా ఉండే పహల్‌గాంవ్ లంకలు; చిక్కటి గుబురులతో నిండిన గుల్‌మార్గ్; నదీ సరస్సులలోని గృహనౌకలు — అన్నీ చేతులు చాచి మిమ్మల్ని ఆహ్వానిస్తాయి.

సులువుగా ప్రయాణం చేయవచ్చు ఆనందంగా కాలం గడపవచ్చు

కాశ్మీరు

విశ్రాంతికి అనువైన ప్రశాంత ప్రదేశం

వివరాలకు

మీకు దగ్గరలోని టూరిస్టు ఆఫీసు వారికి రాయండి.

డైరెక్టర్ ఆఫ్ టూరిజమ్
జమ్మూ - కాశ్మీరు ప్రభుత్వం, శ్రీనగర్
మీ వారికి గాని వ్రాయండి.

Printed and Published for Nageswar Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St. Madras-1. Editor S. Sambha Murti